## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ۔


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ   نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ   وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْد

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపుటి 4
సంచిక 06
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

07 ఫిబ్రవరి 2019, 01 జమాది ఉస్సాని 1440, హి.ఖ, 07 తబ్లీఘ్1398, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

تُوْلِجُ الَّیْلَ فِی النَّھَارِ وَتُوْلِجُ النَّھَارَ فِی الَّیْلِ ۫ وَتُخْرِجُ الْحَیَّ مِنَ الْمَیِّتِ وَتُخْرِجُ الْمَیِّتَ مِنَ الْحَیِّ ۫ وَتَرْزُقُ مَنْ تَشَآءُ بِغَیْرِ حِسَابٍ○

నీవు రాత్రిని దినము నందు ప్రవేశింపజేతువు. దినమును రాత్రి యందు ప్రవేశింపజేతువు. నీవు మృతుల నుండి జీవితులను తీతువు, జీవితుల నుండి మృతులను తెచ్చెదవు. నీకు ప్రీతి పాత్రులైన వారికి అగణ్యముగా ప్రసాదింతువు. (ఆలే ఇమ్రాన్ :28)

ఒకవేళ పాపం అనేది లేనిచో మానవునిలో అహంకారం విషంవలే పెరుగును. ఫలితముగా అతడు నాశనమగును. తౌబహ్ దాని సామార్థ్యంను అంతం చేస్తుంది. గర్వము, వింత పోకడల వలన వచ్చు కష్టాల నుండి పాపం (అనే భయం) మానవున్ని కాపాడుతుంది. పరిశుద్ధ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ప్రతి రోజు 70సార్లు ప్రాయశ్చిత్తం చేసేవారైనచో మనము ఎన్ని సార్లు చేయవలసి ఉ ంటుంది?. పాపాలను ఇష్టపడువారే పాపాల నుండి ప్రాయశ్చిత్తం చేసుకొనుటకు సిద్దపడరు. పాపాన్ని పాపంగా భావించువారు చివరికి ఒక రోజు దానిని విడనాడుదురు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### బైఅత్ మరియు తౌబహ్:

బైఅత్ చేయడం వలన కల్గు లాభాలేమిటి? బైఅత్ చేయవలసిన అవసరమేమిటి? అనే విషయాన్ని మనం తెలుసుకోవాలి. ఎప్పటివరకైతే ఒక వస్తువు యొక్క ప్రాధాన్యత, దాని విలువ మనకు తెలియదో అప్పటి వరకు దాని విశిష్టతను మనము గుర్తించలేము. ఇంట్లో మానవ జీవితంనకు చెందిన ఎన్నో సిరి సంపదలు ఉండును. ఉదా॥ రూపాయలు, గవ్వలు, కట్టెలు మొ॥నవి. వస్తువు అవసరాన్ని బట్టి అందుకు అనుగుణంగా దానిని భద్రపర్చడం జరుగుతుంది. రూపాయలను, పైసలను దాచుటకు తీసుకొను జాగ్రతను అతడు ఒక గవ్వను భద్రపర్చుటకు తీసుకోలేడు. కట్టెల వంటి వాటికి ఒక మూలకు పడవేయును. దేనిని పోగొట్టుకున్నచో అతనికి చాలా నష్టము వాటిల్లునో దానినే అతడు చాలా జాగ్రతగా భద్రపర్చుకొనునని అధికులు భావిస్తుంటారు. అదే విధముగా బైఅత్‌లో కూడ "తౌబ" అనే అత్యంత వైభవోపేతమైన విషయం దాగియున్నది. దాని అర్థం రుజూఉ .(మరల సంప్రదించుట) మానవుడు అలవాటు పడినటువంటి లోపాలను ఒక స్వస్థలముగా భావించి, ఆ లోపాలలో జీవించి వాటిని వదిలివేయుటనప్పుడు తన స్వస్థలమును విడిచిపెట్టునప్పుడు కలుగునట్టి స్థితిని ఏర్పడుటకు గల మారుపేరుయే తౌబ. మరియు రుజూఉ అనగా పవిత్రతను అవలంభించడం. స్వస్థలంను వీడడం చాలా బాధను కల్గిస్తుంటుంది. వేల ఇబ్బందులు ఏర్పడుతాయి. ఒక ఇంటిని వదిలినప్పుడే మానవునికి చాలా ఇబ్బంది కల్గుతుంది. అలాంటప్పుడు స్వస్థలంను వీడినచో అతడు తన మిత్రులందరిని వదులుకోవలసి వస్తుంది. పైగా వస్తువులన్నింటిని ఉదాహరణకు మంచం, పరుపులు, పొరుగువారు, వీధులు, వాడలు అన్నింటిని వదిలివేయవలసి వస్తుంది. ఒక క్రొత్త ప్రాంతానికి వెళ్ళవలసి ఉంటుంది. అనగా మరల తన స్వస్థలంనకు ఎన్నడు తిరిగిరాడు. దీని పేరే తౌబహ్. పాపాలకు మిత్రులు కొందరు ఉంటారు, నిష్టాపరతకు మిత్రులు కొందరుంటారు. ఈ మార్పునే సూఫీలు మరణంతో పోల్చారు. పాశ్చత్తాపం చేయువారికి పెద్ద పెద్ద ఆటంకములు ఎదురవుతుంటాయి. అల్లాహ్ తాలా కరుణామయుడు, దయామయుడు. అందుకే పాశ్చాత్తాప్తులకు వారు విడిచిపెట్టిన వాటికి ప్రతిఫలం చేకూర్చనంత వరకు వారికి మరణంను ప్రసాదించడు. ఇన్నల్లాహ్ యుహిబ్బుత్తవ్వాబీన (బఖ్రహ్ 223).అను సూక్తులో అల్లాహ్ తాలా ఈ విషయాన్నే తెల్పుచున్నాడు. పాశ్చాత్తాపం చెందిన వ్యక్తి పేదవానిగా, నిస్సహాయకుడిగా ఉంటాడు. అందుకే అల్లాహ్ తాలా వారిని ఇష్టపడుతాడు. వారిని ప్రేమిస్తాడు, వారిని పుణ్యాత్ముల వర్గంలో చేర్చుతాడు. ఇతర జాతుల వారు దేవున్ని దయామయుడిగా, కరుణామయుడిగా విశ్వసించరు. క్రైస్తవులు దేవున్ని దౌర్జన్యుడిగా, కొడుకును కరుణామయుడిగా భావిస్తారు, అందుకు గల కారణం తండ్రి పాపాలను క్షమించలేదు, అందుకే కొడుకు తన ప్రాణాలను అర్పించి పాపాలను క్షమింపజేశాడు. తండ్రి కొడుకుల మధ్య ఇంత వ్యత్యాసం ఉండడం మూర్ఖత్వం. తండ్రి గుణగణాలు, అలవాట్లు కొడుకులో ఉంటాయి. (కాని ఇక్కడ పూర్తి భిన్నముగా ఉన్నది.) ఒకవేళ అల్లాహ్ తాలా కరుణామయుడిగా లేనిచో మానవుడు ఒక్క క్షణం కూడ ప్రాణాలతో ఉండలేడు. మానవుని కంటే ఎంతో ముందు అతనికి ప్రయోజనం చేకూర్చు ఎన్నో వస్తువులను తయారు చేసి సిద్దంగా ఉంచినటువంటి దేవుని పట్ల తౌబహ్ మరియు ప్రయత్నంలను అతడు స్వీకరించడని భావించవచ్చునా?.

### పాపం మరియు తౌబహ్ వాస్తవికత:

దేవుడు పాపాన్ని పుట్టించిన కొన్ని వేల సంవత్సరాల తరువాత పాపాలను క్షమించాలనే ఆలోచన కల్గింది అనునది పాపం యొక్క వాస్తవికత కాదు. ఏ విధముగానైతే ఈగకు రెండు రెక్కలు ఉండునో ఒక దానిలో విషం, మరొక దానిలో ఔషదం అదే విధముగా మానవునికి కూడ రెండు విధానాలు గలవు. ఒకటి పాపం, రెండవది ప్రాయశ్చిత్తం. పాశ్చాత్తాపం, సిగ్గు. ఒక వ్యక్తి తన సేవకున్ని కోపం తీరువరకు కొట్టినచో తరువాత అతడు చింతించును. ఇది ఒక సృష్టి ధర్మం. అనగా రెండు విధానాలలో ఒకేసారి కదలికలు వచ్చును. విషంతో పాటు ఔషదం కూడ గలదు. విషం ఎందుకు సృష్టించబడింది అనునది ఇక్కడ తలెత్తు ప్రశ్న. ఇందుకు సమాధానమేమనగా వాస్తవానికి ఇది విషమే అయినప్పటికి దాని సామార్థ్యాన్ని తగ్గించినచో అదొక అద్భుతమైన ఔషదంగా పనిచేస్తుంది. ఒకవేళ పాపం అనేది లేనిచో మానవునిలో అహంకారం విషంవలే పెరుగును. ఫలితముగా అతడు నాశనమగును. తౌబహ్ దాని సామార్థ్యంను అంతం చేస్తుంది. గర్వము, వింత పోకడల వలన వచ్చు కష్టాల నుండి పాపం (అనే భయం) మానవున్ని కాపాడుతుంది. పరిశుద్ధ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయముగా ప్రతి రోజు 70సార్లు ప్రాయశ్చిత్తం చేసేవారైనచో మనము ఎన్ని సార్లు చేయవలసి ఉంటుంది?. పాపాలను ఇష్టపడువారే పాపాల నుండి ప్రాయశ్చిత్తం చేసుకొనుటకు సిద్దపడరు. పాపాన్ని పాపంగా భావించువారు చివరికి ఒక రోజు దానిని విడనాడుదురు.

హదీస్‌లో ఈ విధముగా గలదు. మానవుడు పదే పదే రోదిస్తూ అల్లాహ్‌ను క్షమించమని వేడుకున్నచో చివరికి అల్లాహ్ తాలా నేను నిన్ను క్షమించాను, ఇకపై నీకు నచ్చిన విధముగా జీవించుము అని తెల్పుతాడు.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 2)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:** (ఈదుల్ ఫితర్ గత సంచిక తరువాయి భాగం)

మీ హక్కులను పొందుటకు వారిపై దౌర్జన్యము చేస్తూ, వారి హక్కులను హరించివేయకుము. ఎందుకనగా ఇది న్యాయ సూత్రమునకు వ్యతిరేకము. అందుకే న్యాయబద్ధముగా నడుచుకోవడములోనే న్యాయము గలదు. తమ హక్కులను మించి ఎలాంటి ఆకాంక్షను కల్గి ఉండరాదు. కొందరు వ్యాజ్యములలో తమ హక్కులను మించి ఆశించడం జరుగుతుంది. “ఈ స్థాయిని అధిగమించ దలచినచో ఉపకార స్థాయి గలదు. అదే మనగా నీవు నీ సోదరుని దుష్టత్వమునకు భిన్నముగా సత్ప్రవర్తనను ప్రదర్శించుము. అతడు నీకు కల్గించిన బాధకు ప్రతిఫలముగా అతనికి సుఖమును చేకూర్చుము. నిర్మోహమాటంతో, సానుభూతితో వారిని ఆధరించుము. ఆ తరువాత ఇయితా ఇజిల్ ఖుర్బా స్థాయి గలదు. అనగా నీవు నీ సోదరులకు ఎన్ని పుణ్యకార్యముల చేసినను, వారికి ఏ స్థాయిలో మంచిని కల్పించినను వారి నుండి నీవు ప్రతిఫలముగా ఏమి ఆశించకూడదు. అది కూడ కేవలం నిస్వార్థముగా, సహజమైన రీతిలో నీ నుండి చేకూరవలెను. సమీపబంధుత్వం వలన ఒక బంధువు మరొక బంధువుకు సహకరించుకున్నట్లుగా ఉండవలెను. ఇది సుగుణాల పరిపూర్ణతకు చేరుకొను చివరి స్థాయి. మానవసేవా దృక్పథంలో ఎలాంటి స్వార్థం, స్వలాభం, స్వప్రయోజనములు దాగి ఉండకూడదు, కేవలం సోదరభావం, మానవ అనుబంధంల ఉత్సాహం ఉన్నతస్థాయిలో ఉండాలి. నిర్మొహమాటముగా, కృతజ్ఞతభావంను కల్పించుకొనుటకు, దుఆలను ఆకాంక్షిస్తూ, మరేవిధమైన వాంచను కల్గి ఉండకుండా కేవలం స్వభావరీత్య ఉండాలి. ” (ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 551-552)

నిర్మొహమాటముగా, నిరాశజనకంగా, మానవుడు కృతజ్ఞుడగుననే ఆలోచనలు లేకుండా, మరేవిధమైన ఆంతర్యము లేకుండా సత్కార్యములు చేయాలి. అంతేగాని నేను సత్కార్యములు చేసినచో అతడు నా కోసం దుఆలు చేయునని కూడ ఆలోచించరాదు. ఎలాంటి ఆకాంక్ష లేకుండా చేసిన సత్కార్యమే అసలైన సత్కార్యము. ఇలాంటి సత్కార్యమే మానవ స్వభావం నుండి వెలువడును.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మానవజాతి పట్ల సానుభూతిని వ్యక్తపర్చు విషయంను గూర్చి పదే పదే అనేక సందర్భాలలో మనకు హితోపదేశం చేసిరి. ఒకచోట వారు (అ) “కొందరు దేవుని హక్కులను చెల్లిస్తారు, నమాజ్‌లు సల్పుతారు, ఉపవాస దీక్షను కొనసాగిస్తారు, చూడడానికి చాలా గొప్ప ఆరాధకులుగా, పుణ్యాత్ములుగా కనిపిస్తారు కాని మానవుల హక్కులను చెల్లించు విషయంలో మాత్రం వారి వ్యవహారశైలి మారిపోతుంది. వారి సత్కార్యముల ప్రామాణికము మారిపోతుందని” కూడ తెలిపారు. ఇది అక్షర సత్యము. నాకు కూడ కొందరు ఇలాంటి విషయాలను వ్రాస్తుంటారు. ప్రజల వ్యవహారముతో ఈ వాస్తవము బహిర్గతమవుతుంది. ఇతరులను గూర్చి వదిలి వేయుము మా భర్తలు, తండ్రులు మస్జిద్‌కు వెళ్ళుతుంటారు, నమాజ్‌లు సల్పుతుంటారు కాని ఇంట్లో మాత్రం వారి వ్యవహార శైలి భిన్నముగా ఉంటుందని కొందరు మహిళలు తమ భర్తలను గూర్చి, కొందరు పిల్లలు తమ తండ్రులను గూర్చి కూడ వ్రాస్తుంటారు. అలాంటి సంఘటనలతో చెడు ప్రభావానికి గురై కొందరు పిల్లలు ధార్మిక వ్యవస్థ నుండి దూరం ఉండడం ప్రారంభించడం మొదలు పెట్టారు. జమాఅత్ కార్యకలాపాల నుండి దూరంగా ఉంటున్నారు. ఒకవేళ భార్య, పిల్లల పట్ల ఏవేని పిర్యాదులున్నచో భర్తలు ప్రేమతో వారికి సర్దిచెప్పుకోవాలి. అంతేగాని కోపగించుకోకూడదు. దాసుల హక్కులను చెల్లించడమనగా కేవలం బయటి వారికి సహాయం చేయడం, సేవ చేయడం కాదు దాని అర్థం. ముందుగా కుటుంబసభ్యుల హక్కులను నెరవేర్చాలి. బయటికి వెళ్ళి స్నేహితులతో బంధువుల వలే, బందువులతో అపరిచితుల వలే నడుచుకోవడం సబబు కాదు. అల్లాహ్ సత్ప్రవర్తనతో నడుచుకొనుటకు నిర్ధేశించిన స్థాయిలలో ముందు బంధువులను స్థానమును కల్పించెను. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను.

“అల్లాహ్‌ను ఆరాధింపుడు. అతనికి సమానులుగా ఇతరులను చేయకుము. తలిదండ్రుల పట్లను, బంధుమిత్రువుల పట్లను, అనాధల పట్లను, పేదల పట్లను, ఇంధువులైన పొరుగువారి పట్లను, బంధువులు కాని పొరుగు వారి పట్లను, మీ సహవాసమునందున వారి పట్లను, బాటసారుల పట్లను, మీ ఆధీనములో ఉన్నవారి పట్లను మిక్కిలి దయతో ప్రవర్తించుడు. నిశ్చయముగా అల్లాహ్ గర్వితుడిని, దాంభికుడిని ప్రేమించడు.” (అన్నిసా-37)

కావున ఈ క్రమ పద్ధతిని గుర్తుంచుకోవలెను. తల్లిదండ్రుల తరువాత సమీపులు భార్య, పిల్లలు. ఆ తరువాత సోదర సోదరీమణులు. ఆ తరువాత సాధరణ ప్రజానికం. ఇందులో కూడ క్రమ పద్దతి గలదు. ముందుగా పొరుగు వారు, ఆ తరువాత పొరుగున గల బంధువులు, ఆ తరువాత బంధువులు గాని పొరుగు వారు. ఒకచోట పొరుగు వారి పట్టికను వారు (అ) ఎంత వివరముగా తెల్పినారనగా మీ చుట్టు ప్రక్కల నలుబై గృహాల నుండి వంద గృహాల వరకు మీ పొరుగువారేనని నిర్ధారించడమైనది.

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 280)

ఆ తరువాత సమావేశాలలో తోడు కూర్చునేవారు, నమాజ్‌లలో వచ్చువారు, జుమా సల్పుటకు వచ్చువారు అందరు పొరుగువారిలో లెక్కింపబడుతారు. ప్రయాణం చేయునప్పుడు తోటి ప్రయాణికులు పొరుగు వారగుదురు. వారి పట్ల కూడ కరుణా, సానుభూతిని చూపాలి. ఎవరికి యజమానులుగా వ్యవహరించెదరో వారి పట్ల కూడ దయా ప్రపూర్ణతతో వ్యవహరించాలి. సానుభూతి చూపాలి. ఈ క్రమము ప్రకారం అందరి హక్కులను చెల్లించాలనే విషయాన్ని కూడ గుర్తుంచుకోవాలి. అంతేగాని కొందరి హక్కులు చెల్లించి మరి కొందరి హక్కులు చెల్లించకపోవడం సరైన పద్ధతి కాదు. ఏ ఒక్కరి హక్కును హరించిన పిర్యాదులు రాకూడదు.

మరల వారిట్లు తెల్పిరి: “మీరు అల్లాహ్‌ను ఆరాధించుడు. అతనికి సమానులుగా మరేవరిని చేయకుము. మీ తల్లిదండ్రుల పట్ల పరోపకారంగా వ్యవహరించుము. మీ సామీప్యుల పట్ల ఉపకారిగా వ్యవహరించుము. ( ఈ పరిదిలో భార్య, పిల్లలు, సోదర సోదరీమణులు, సమీప, దూర బంధువులందరు చేరుదురు.) అనాథల పట్ల కూడ ఉపకారిగా వ్యవహరించుము. నిరాధారుల పట్ల కూడ ఉపకారిగా వ్యవహరించుము. సమీపంలో గల పొరుగు వారు, దూరంలో ఉన్న పొరుగు వారు, పని చేయు చోట ఉన్న మిత్రులు, ప్రయాణంలో ఉన్న తోటివారు, నమాజ్‌లలో ప్రక్కన ఉండేవారు, ధార్మిక విద్యను అభ్యసించు సమయంలో వెంట కూర్చొనువారు. బాటసారులు, మీ అధీనంలో ఉన్న ప్రాణులు, మొదలగు వారందరితో దయతో వ్యవహరించుము. గర్వితుడితో, గొప్పలు చెప్పుకొను వారితో , ఇతరులపై దయ చూపని వారితో అల్లాహ్ స్నేహం చేయడు. (చష్మయే మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 208-209)

ఈ విషయాన్నే మరొక చోట ఈ విధముగా తెల్పిరి. “ మీరు మీ తల్లిదండ్రులకు సత్కార్యములు చేయుడు, సామీప్యులతో, అనాథలతో, నిరాధారముల గలవారితో కూడ దయతో వ్యవహరించుడు. మీకు పరిచయం ఉన్న సమీప పొరుగు వారితో, మీకు పరిచయం లేని సమీప పొరుగు వారితో, బాటసారులతో, సేవకులతో, బానిసలతో ( ముందుగా జంతువులని తెలుపడం జరిగింది, కాని ఇక్కడ వాటిని వివరించడం జరిగింది.) మీ గుర్రాలతో, మేకలతో, ఎద్దులతో, ఆవులతో, పశుపక్షాదులతో, మీ అధీనంలో ఉన్న వారితో దయతో వ్యవహరింపుడు. ఎందుకనగా మీ ఆరాధకుడైన అల్లాహ్ తాలాకు ఇలా వ్యవహరించడం చాలా ఆనందమునిచ్చును. అతడు నిర్లక్ష్యం వహించు వారిని, స్వార్థపరులను ప్రేమించడు. (ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 358)

సానుభూతిని చూపడంలో, సత్కార్యములు ఆచరించడంలో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జంతువులను కూడ మరచిపోలేదు. కావున జంతువులతో కూడ సానుభూతితో వ్యవహరించవలసి ఉన్నప్పుడు మనము మన కుటుంబీకులకు, భార్య పిల్లలకు ఎంతటి ప్రాధాన్యతనివ్వాలో ఒక్కసారి ఆలోచించాలి. ఆ తరువాత క్రమ పద్ధతిలో అందరికి.

ఈ హక్కులను చెల్లించని వారిలో గర్వము ఉన్నదని, పొగరు ఉన్నదని, వీరు కృతఘ్నులని అల్లాహ్ తాలా పేర్కొనడం జరిగింది. వీరు అల్లాహ్ తాలాతో కూడ కృతఘ్నులుగానే ఉంటారు. అల్లాహ్ తాలా భార్యపిల్లలను ఇవ్వడం జరిగింది. ఒకవేళ వారితో ప్రేమతో వ్యవహరించనితో వారు అల్లాహ్‌కు కృతఘ్నులగుదురు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హక్కును గూర్చి ప్రత్యేకించి దాసుల హక్కులను గూర్చి ఒక చోట ఇలా తెల్పిరి.

“ ధర్మాశాస్త్రములో రెండురకాల హక్కులను గూర్చి తెలియజేయడం జరిగింది. ఒకటి అల్లాహ్ హక్కులు, రెండవది అతని దాసుల హక్కులు. కాని నాకు తెలిసిన విషయమేమనగా, ఒకవేళ ఎవరైన దురదృష్టుడు కాకూడదని కోరుకున్నచో అల్లాహ్ హక్కులను చెల్లించడం చాలా సులభం. ఎందుకనగా అతడు మిమ్ములను భోజనం పెట్టమని అడగడం లేదు. అతని ఎలాంటి అవసరం లేదు. ( పేజి నం లో చదువుము).

# జుమా ప్రసంగము

నేడు 2019 సం॥ మొదటి శుక్రవారము. కనుక ఈ సందర్భముగా నేను ప్రపంచ వ్యాప్తముగా నున్న అహ్మదీయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుచున్నాను. అల్లాహ్ తఆలా ఈ సంవత్సరమును మన కొరకు శుభదాయకము చేయుగాక! అసంఖ్యాక విజయములను అందించుగాక! కేవలం నామమాత్రముగా శుభాకాంక్షలు తెలుపుకొనుట మనకు ఎలాంటి ప్రయోజనమును కలిగించదని మనము గుర్తుంచుకోవలెను. నామమాత్రపు శుభాకాంక్షల వలన మనము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందలేము. అల్లాహ్ తఆలా మనకు మరొక క్రొత్త సంవత్సరమును అందించి, అందులో అడుగిడుటకు అనుగ్రహించి నందున, ఈ సంవత్సరములో మనము మన లోపాలను, బలహీనతలను దూరము చేసుకోవాలని నిశ్చయించుకోవాలి.

"మానవుడు బైఅత్ చేసిన తరువాత ఈ జమాఅత్ సత్యమైనదని విశ్వసించుటకే పరిమితం కాకూడదు. ఇలా విశ్వసించడం వలన శుభం లభించును. ..... కాని ఈ సంస్థలో చేరినవారు పుణ్యులగుటకు, ధర్మబద్ధులగుటకు, అన్ని రకాల దుష్టత్వముల నుండి దూరముండుటకు ప్రయత్నించవలెను. ...... రాత్రింబవళ్ళు భీతితోయుండము, మృదువుగా మాట్లాడుము, పశ్చత్తాపమును అలవర్చుకొనుము, నమాజులలో దుఆలు చేయుము." నమాజుల హక్కులు చెల్లించి, వాటిని అతి శ్రద్ధతో చదివినప్పుడే దుఆలు ఆమోదించబడును. ...... కేవలం విశ్వసించినంత మాత్రమున మానవునికి ప్రయోజనం చేకూరదు..... అల్లాహ్ తఆలా కేవలం నోటి మాటలను ఇష్టపడదు. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా విశ్వాసముతో పాటు సత్కర్మలను కూడ ఆచరించమని ప్రస్తావించెను. ఆవగింజంత భేదాభిప్రాయము లేని దానినే సత్కర్మ అనబడును. "

ఇప్పుడు నేను నేటి రెండవ అంశమును గూర్చిప్రస్తావించెదను. జనవరి నుండి వఖ్ఫేజదీద్ ఆర్థిక సంవత్సరము ప్రారంభమవుతుందనే విషయము మనందరికి తెలిసినదే. కావున జనవరి మొదటి లేదా రెండవ జుమాఖుత్బాలో వఖ్ఫే జదీద్ నూతన సంవత్సర ప్రకటన చేయబడుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ధన త్యాగము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ ప్రత్యేకత అనబడుతుంది. ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర ఖుర్ఆన్, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములు, ఉపదేశముల ఆధారముగా ధన త్యాగపు ఒక విశిష్ట భావము మనకందించినారు. అలాంటప్పుడు ఇది ఎందుకు ప్రత్యేకత కాకూడదు?. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో అనేచోట్ల దైవమార్గంలో ఖర్చుచేయమని ప్రత్యేక శ్రద్ధను కల్పించాడు. అలా అని అల్లాహ్‌కు మన డబ్బుతో అవసరమున్నదని కాదు. కేవలం మనకు లబ్ది చేకూర్చుటకు మాత్రమే శ్రద్ధకల్పించాడు.

వసూలు పరంగా భారత్‌లోని రాష్ట్రములు ఇట్లు గలవు. కేరళ, జమ్మూ కశ్మీర్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, వెస్ట్ బెంగాల్, పంజాబ్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్. వసూలు పరంగా భారత్‌లోని జమాఅతులు ఇట్లు గలవు. హైద్రాబాద్ ప్రథమ స్థానములో ఉండగా, ఖాదియాన్ ద్వితీయ, పత్తాపిరియం, కాలికట్, కోల్కతా, బెంగళూరు, చెన్నై, కరుళాయి, రిషినగర్, ఢిల్లీ గలవు.

ఈ పేర్లన్ని ఊర్దులో వ్రాయబడినవి, కావున చదవడంలో పొరపాటు దొర్లే అవకాశం గలదు. (అందుకని ఆంగ్లంలో కూడ వ్రాయడం జరిగింది.) మొత్తానికి ఈ స్థానాలను గూర్చిన సమాచారం ఆయా జమాఅత్‌లకు ముందుగానే చేరి ఉంటుంది.

పాల్గొన్న అన్ని దేశముల సభ్యుల ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా శుభము కలిగించి, భవిష్యత్తులో కూడ ఉన్నత త్యాగములు సమర్పించుటకు అనుగ్రహించుగాక! (ఆమీన్).

సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 04 జనవరి 2019 ( 04 సులహ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

నేడు 2019 సం॥ మొదటి శుక్రవారము. కనుక ఈ సందర్భముగా నేను ప్రపంచ వ్యాప్తముగా నున్న అహ్మదీయులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుచున్నాను. అల్లాహ్ తఆలా ఈ సంవత్సరమును మన కొరకు శుభదాయకము చేయుగాక! అసంఖ్యాక విజయములను అందించుగాక! కేవలం నామమాత్రముగా శుభాకాంక్షలు తెలుపుకొనుట మనకు ఎలాంటి ప్రయోజనమును కలిగించదని మనము గుర్తుంచుకోవలెను. నామమాత్రపు శుభాకాంక్షల వలన మనము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందలేము. అల్లాహ్ తఆలా మనకు మరొక క్రొత్త సంవత్సరమును అందించి, అందులో అడుగిడుటకు అనుగ్రహించి నందున, ఈ సంవత్సరములో మనము మన లోపాలను, బలహీనతలను దూరము చేసుకోవాలని నిశ్చయించుకోవాలి. అంధాకారముల నుండి దూరముండుటకు ప్రయత్నించాలి. గత సంవత్సరములో ఏర్పడిన లోపాలు, బలహీనతలు మరల పునారావృత్తం కాకుండ చూచుకొనుటకు ప్రయత్నించాలి. అప్పుడే మనం నిజమైన శుభాకాంక్షలు తెల్పుకున్న వారమగుదుము. ఏ పవిత్ర మార్పు కొరకు మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ చేసినామో ఆ మార్పును మనము గతము కంటే ఎక్కువగా మనలో కల్పించుకొనుటకు ప్రయత్నించాలి. . ఒక అహ్మదీ ఎలా యుండవలెనో తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి.

"మానవుడు బైఅత్ చేసిన తరువాత ఈ జమాఅత్ సత్యమైనదని విశ్వసించుటకే పరిమితం కాకూడదు. ఇలా విశ్వసించడం వలన శుభం లభించును. ..... కాని ఈ సంస్థలో చేరినవారు పుణ్యులగుటకు, ధర్మబద్ధులగుటకు, అన్ని రకాల దుష్టత్వముల నుండి దూరముండుటకు ప్రయత్నించవలెను. ...... రాత్రింబవళ్ళు భీతితోయుండము, మృదువుగా మాట్లాడుము, పశ్చత్తాపమును అలవర్చుకొనుము, నమాజులలో దుఆలు చేయుము." నమాజుల హక్కులు చెల్లించి, వాటిని అతి శ్రద్ధతో చదివినప్పుడే దుఆలు ఆమోదించబడును. ...... కేవలం విశ్వసించినంత మాత్రమున మానవునికి ప్రయోజనం చేకూరదు..... అల్లాహ్ తఆలా కేవలం నోటి మాటలను ఇష్టపడదు. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా విశ్వాసముతో పాటు సత్కర్మలను కూడ ఆచరించమని ప్రస్తావించెను. ఆవగింజంత భేదాభిప్రాయము లేని దానినే సత్కర్మ అనబడును. " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 274-275, ప్రచురణ ఇంగ్లాండ్, ఎడిషన్ 1985)

ఈ ప్రమాణికమును, ఈ ప్రణాళికను మనము ఈ సంవత్సరములో ఆచరించినచో, వీటినన్నింటిని సాధించుటకు తమ శక్తి యుక్తులన్నిటిని వినియోగించుటకు ప్రయత్నించినచో ఈ సంవత్సరం నిశ్చయముగా మనకు శుభ దాయకమగును, అనేక శుభములను కలిగించు సంవత్సరమగును. ఇలా కానిచో నేను చెప్పినట్లు క్రొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుట కేవలం నామ మాత్రమనబడును. కేవలం నూతన సంవత్సరపు ప్రారంభ రాత్రి తహజ్జుద్ మరియు సామూహిక ఫజర్ నమాజ్ నల్పినంత మాత్రమున అవి నంవత్సరమంతయు చేయు

పుణ్యకార్యములపై ఆధిక్యతను కల్గి ఉండవు. వాస్తవానికి సాధ్యమైనంత వరకు సంవత్సరమంతయు ఇలా నమాజ్‌లు సల్పుటకు ప్రయత్నించుటయే నిజమైన పుణ్యమనబడును. ఇందుకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక! మన వ్యక్తిగత జీవితములో కూడ ఈ సంవత్సరము మనకు అనన్య శుభములను అందించుగాక! జమాఅత్ పరంగా కూడ అసాధారణమైన విజయములను తిలకించు భాగ్యమును మనము కల్పించు గాక!.

ఇప్పుడు నేను నేటి రెండవ అంశమును గూర్చిప్రస్తావించెదను. జనవరి నుండి వఖ్ఫెజదీద్ ఆర్థిక సంవత్సరము ప్రారంభమవుతుందనే విషయము మనందరికి తెలిసినదే. కావున జనవరి మొదటి లేదా రెండవ జుమాఖుత్బాలో వఖ్ఫె జదీద్ నూతన సంవత్సర ప్రకటన చేయబడుతుంది. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ధన త్యాగము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్ ప్రత్యేకత అనబడుతుంది. ఈ కాలములో హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర ఖుర్ఆన్, ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశములు, ఉపదేశముల ఆధారముగా ధన త్యాగపు ఒక విశిష్ట భావము మనకందించినారు. అలాంటప్పుడు ఇది ఎందుకు ప్రత్యేకత కాకూడదు?. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో అనేచోట్ల దైవమార్గంలో ఖర్చుచేయమని ప్రత్యేక శ్రద్ధను కల్పించాడు. అలా అని అల్లాహ్‌కు మన డబ్బుతో అవసరమున్నదని కాదు. కేవలం మనకు లబ్ది చేకూర్చుటకు మాత్రమే శ్రద్ధకల్పించాడు. సామూహికముగా చూసినచో జమాఅత్ అభివృద్ధికి ఇది ఊతమిస్తుంది. మరియు జమాఅత్‌నకు కూడ లబ్ది చేకూర్చుతుంది. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. వత్త ఖుల్లాహ్ మ అస్తతఅతుం వస్మఊ వ అతిఊ వ అన్ఫిఖూ ఖైరన్ లి అన్ఫుసికుం వమన్ యుఅఖ షుహ్హా నఫ్సిహి ఫ ఉలాయిక హుముల్ ముఫిలిహూన్. (అత్తఘాబున్:17). అనగా కనుక మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌కు భయపడుడు. వినుడు, విధేయులగుడు. ఖర్చు చేయుడు. మీ కొరకిది ఉత్తమమైనది. పిసనారి తనము నుండి రక్షింపబడు వారే విజయులగు వారు. మరల ఇట్లనెను.

اِنۡ تُقۡرِضُوا اللّٰہَ قَرۡضًا حَسَنًا یُّضٰعِفۡہُ لَکُمۡ وَ یَغۡفِرۡ لَکُمۡ ؕ وَ اللّٰہُ شَکُوۡرٌ حَلِیۡمٌ

(అత్తఘాబున్:18) మీరు అల్లాహ్‌కు ఉచితమైన అప్పు ఇచ్చినచో అతడు దానిని మీ కొరకు పెంచును. మిమ్ములను క్షమించును. అల్లాహ్ గుణాగ్రహీత, సహన శీలుడు.

తన మార్గములో ఖర్చు చేయువారికి అల్లాహ్ తఆలా ఎంతో పెంచి ఇచ్చును. ఈ ధన త్యాగము వలన వ్యక్తిగత ప్రయోజనముతో పాటు జమాఅత్ అభివృద్ధి కూడ జరుగును. తరువాత కాలంలో అది కూడ సభ్యుల ప్రగతికే దోహదపడును. ఇదే విధముగా ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. లోభితనము నుండి దూరముండుము. ఈ లోభితనము వల్లనే గత జాతులు నాశనమైనవి. ( సునన్ అబూ దావూద్, కితబు జ్జకాత్, బాబ్ ఫి షహ్హ్ హదీస్ 1698) ఇదే విధముగా వారు సల్లల్లాహు అలైహి వసల్లం మరో సందర్భమున ఇట్లనిరి. అర్ధ ఖర్జూరము ఖర్చు చేయు స్థోమత వున్నను ఖర్చు చేసి నరకం నుండి తప్పించుకొనుము. (సహి బుఖారి, కితాబు జ్జకాత్, బాబ్ ఇత్తఖున్నారు వలౌ బిషక్కి తమ్రతిన్... హదీస్ 1417)

అల్లాహ్ తఆలా మార్గములో చేయు ఈ చిన్న ఖర్చు కూడ అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, నరకం నుండి మోక్షము పొందుటకు ఉపయోగపడును. మనప్రయోజనాల కొరకే ఈ ధన త్యాగములు. ధన త్యాగపు ప్రాముఖ్యతను మనకు సూచించుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"ఒక వైపు ధనమును, మరో వైపు అల్లాహ్‌ను ప్రేమించడం అనేది మీకు తగదు. కేవలం ఒకే దానిని ప్రేమించగలరు. కావున అల్లాహ్‌ను ప్రేమించు వాడు అదృష్టవంతుడు. మీలోని ఎవరైనా అల్లాహ్‌ను ప్రేమిస్తూ, అతని మార్గములో ధనమును ఖర్చు చేసినచో అల్లాహ్ తఆలా ఇతరుల కంటే అతని ధనములోనే అధిక శుభములు కలిగించునని నేను నమ్ముతాను. ఎందుకనగా ధనము స్వయంగా రాదు. అల్లాహ్ తఆలా నిశ్చయముతో వచ్చును. అల్లాహ్ తఆలా కొరకు ఎవరైనా కొంత ధనము వీడినచో అతడు దానిని తప్పక పొందును. కాని ధనమును ప్రేమించుచు సరియైన రీతిలో అల్లాహ్ తఆలా మార్గములో సేవ చేయనిచో అతడు తప్పక ఆ ధనమును కోల్పోవును. ధనము మీ ప్రయత్నము వల్లన వచ్చునని భావించకుము. అల్లాహ్ తఆలా తరపున వచ్చును. మీరు కొంత ధనము ఖర్చు చేసి లేదా మరో రకంగా సేవ చేసి అల్లాహ్ తఆలా, అతని ప్రవక్తపై ఉపకారము చేస్తున్నారని భావించకూడదు. ఈ సేవ కొరకు పిలిచి అతడు మీపై ఉపకారము చేసెను........ ఈ పని ఆకాశము నుండి జరుగుచున్నదని మీరు నిశ్చయముగా గుర్తుంచుకోగలరు. మీరు చేస్తున్న సేవ మీకే మేలు కలిగించును. " (మజ్మూఅ ఇష్తిఆరాత్ సంపుటి 3, పుట 497-498).

అల్లాహ్ తఆలా కృపానుసారము త్యాగము, సేవ పట్ల గల ఈ స్ఫూర్తిని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్‌లో చేరినవారు ఎంతో బాగా అర్థము చేసుకున్నారు. అనగా చాలా మంచిగా అర్థము చేసుకున్నారు. కావున అహమహమికతో త్యాగము చేయుటకు శ్రద్ధ చూపుచున్నారు. చాలా కాలము క్రితమే అహ్మదియ్యత్‌ను స్వీకరించిన వారు మాత్రమే కాక క్రొత్తగా బైఅత్ చేసిన వారు కూడ ఈ ధన త్యాగ స్ఫూర్తిని, వాస్తవికతను బాగానే అర్థము చేసుకుంటున్నారు. కడు బీదరికములో జీవించుచున్నను ధన త్యాగములో వెనుకంజ వేయుటను ఇష్టపడని వారు కూడ యున్నారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హయాంలో వారి అనుచరులు త్యాగములు సమర్పించినట్లే వీరు కూడ త్యాగములు సమర్పించుచున్నారు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అప్పుడు కొందరి గురించి ఇట్లనిరి. నేను నా జమాఅత్ ప్రేమ, వినమ్రత పట్ల ఆశ్చర్యపడుచున్నాను, వారిలో చాలా మంది కొద్ది ఆదాయము పొందువారున్నారు. ఇందుకు మియా జమాలుద్దీన్, ఖైరుద్దీన్, ఇమాముద్దీన్ కశ్మీరి వంటి అనుచరుల ఉదాహరణను వారు తెలిపిరి. వీరు నా గ్రామమునకు సమీపములోనే వుంటారు. ఈ ముగ్గురు సోదరులు బహుశా కూలీ చేసి రోజు 3,4 ఆనాలు సంపాదిస్తారు. కాని క్రమం తప్పకుండా ప్రతి నెల చందా చెల్లిస్తారు, చందాలో పాల్గొంటారు. ఇటువంటి వ్యక్తులు ఇప్పుడు కూడ యున్నారు. (అనుబంధం అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 313 పుట).

ఆ మహాత్ములు నాడు ధర్మంను వ్యాపింపజేయుటకు చేసిన త్యాగాలకు నేడు వారి సంతానం, వంశీకులు ఎంతో అండంభరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారు. ఈ స్ఫూర్తియే నేడు మనకు కనిపిస్తుంది. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలం గడిచి 100 సంIIలకు పైబడినను, ప్రజలు స్వయముగా వర్తమాన ఖలీఫాను కలుసుకోకున్నను కొన్ని ప్రాంతాలలో పేద వారిలో, చాలా దూరంలో ఉన్నవారిలో కూడ ఈ ఉదాహరణలు మనకు కనిపిస్తూనే ఉన్నాయి. కాని ధార్మిక అభిమానం, ఖిలాఫత్ పట్ల విధేయత, హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన ప్రతిజ్ఞ మరియు వాగ్దానములను నెరవేర్చుటలో వినమ్రత, ధర్మం కొరకు త్యాగస్ఫూర్తి వంటివి ఎంతగా వారిలో పెరిగినవనగా వాటిని చూసినచో ఆశ్చర్యమేయును. కేవలం ఈ అంశాన్నే క్షుణ్ణముగా పరిశీలించినచో హ్రజత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం సత్యత మనకు బహిర్గతమవును. ఈ స్ఫూర్తిని కేవలం అల్లాహ్ తాలా కాకుండా మరెవరు కూడ ప్రజల హృదయాలలో స్థిరపర్చలేరు. కొందరి త్యాగాలను గూర్చి, పలితముగా అల్లాహ్ తాలా వారితో వ్యవహరించిన విధానమునకు చెందిన కొన్ని సంఘటణలను నేను మీ ముందు ప్రస్తావించెదను.

ఘానాకు చెందిన ఒక మిత్రులు ఫరీమ్ పూంగ్ గారు ఇట్లు తెలిపిరి. కొన్ని సంవత్సరముల క్రితం నేను నా చదువు గురించి ఐదు వేల పౌండ్లు ఫీస్ చెల్లించాల్సి వుండెను. అప్పుడు నేను పని కూడ చేయుచుంటిని. కాని అప్పుడు నా వేతనము ఎక్కువ లేకుండెను. నేను పన్నెండు నెలల వేతనము కూడబెట్టినను ఇంత డబ్బు అయ్యేది కాదు. ఇంతలోనే నాకు బ్యాంకు నుండి 3 వేల పౌండ్లు ఋణము లభించెను. ఇలా నా వేతనములోని 40% ఋణ కిస్తులు మినహాయించ బడుచుండెను. అయినను నేను మొత్తం వేతనము ప్రకారముగా చందా చెల్లించేవాడిని. 40% తగ్గుచున్న విషయమును పట్టించుకోలేదు. ఇదిలా వుండగా ఒక రోజు నేను కమాసి మిషన్ వెళ్లగా అక్కడ నున్న సర్కట్ ప్రచారకులు నా వఖ్ఫె జదీద్ చందా వాగ్దానమును నాకు గుర్తు చేయించిరి. అప్పుడు నేను జేబులో చేయిపెట్టగా నా వాగ్దానమునకు సరిపడు నగదు యుండెను. ఈ నగదును చందాలో చెల్లించినచో మిగతా రోజులు ఉద్యోగము కొరకు వెళ్ళుటకు నాకు కిరాయి డబ్బులు వుండవని నేను ఆలోచించితిని. కాని ఆ నగదును నేను సత్వరమే చందాలో చెల్లించి, మిషన్ హౌజ్ నుండి ఇంటికి తిరిగి వచ్చుచుండగా ఫోన్‌లో ఒక సమాచారము బ్యాంకు నుండి వచ్చెను. బ్యాంకు నుండి కొంత నగదు నా ఖాతాలో జమ చేసినట్లు అందులో సమాచారముండెను. చూసుకోగా నేను చందాలో ఇచ్చిన నగదు కంటే 5 రెట్లు ఎక్కువ వున్నట్లు

తెలిసినది. అల్లాహ్ తాలా రెట్టింపు చేసి తిరిగి ఇచ్చునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముందే తెల్పినారు. నా వేతనము ముందుగానే నా ఖాతాలో వేయబడినందున పొరపాటుగా ఈ నగదు బ్యాంకు నుండి వచ్చివుండవచ్చును, దానిని వారు తిరిగి తీసుకొంటారని భావించితిని. మరుసటి రోజు నేను ఉద్యోగానికి వెళ్ళగా గత నెలల మిగులు నగదు ప్రభుత్వము నుండి లభించినదని నాకు తెలిసినది. అందుకు నేను అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపితిని. ఇబ్బంది అగునని తెలిసి కూడ చందా చెల్లించుటకు అల్లాహ్ తఆలా నాకు ధైర్యము నొసంగెను. అప్పటి నుండి నేను నా వాగ్దానములు, చందా చెల్లింపుల గురించి ప్రత్యేక శ్రద్ధ చూపుతుంటాను.

ఆఫ్రికాలో బూకీనఫాసూ అను ఒక దేశం గలదు. అక్కడి వారందరు ఫ్రెంచ్ భాష మాట్లాడుతారు. అక్కడి బూబూ జులాసూకు చెందిన ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. బూబూ జులాసూ అక్కడి ఒక నగరం పేరు. జోది గారు అనబడే ఒక నూతన అహ్మదీయులు కొంత కాలంగా మనోవ్యాదితో బాధపడుచుండేవారు. నిద్ర మాత్రలు ఉపగించేవారు. వారు మనోవ్యాదికి చాలా గురైనారు. ఒకరోజు వారు మన మిషన్‌కు వచ్చారు. వఖ్ఫే జదీద్ మరియు తహరీకే జదీద్ చెల్లించెదనని తెల్పి, నిర్ణయిత ప్రామాణికమును అడిగిరి, అందుకు మన మిష్నరి గారు నీ శక్తి సామర్థ్యములకు అనుగుణముగా చెల్లించవచ్చునని సమాధానమిచ్చిరి. అందుకు వారి సుమారుగా ఎంత చెల్లించవలెనని మరల ప్రశ్నించిరి. అందుకు మన మిష్నరిగారు సమాధానమివ్వగా వారు ఎంతో సంతోషంతో చందా చెల్లించి వెళ్ళిఫోయిరి. కొన్ని రోజుల తరువాత మరల వారు మిషన్ హౌజ్‌కు వచ్చి ఇట్లనిరి. నేను అనారోగ్యముగా ఉండేవాడిని, కాని చందా శుభముల వలన నేను ఆరోగ్యవంతుడినైనాను. నిద్ర మాత్రలు తీసుకోవడం మానేశాను. మనశ్శాంతి కూడ నాకు లభిస్తుంది. ఆ తరువాత అల్లాహ్ తాలా పట్ల ఆకర్శితుడినైనాను, చందా ఇవ్వడం వలన ప్రార్థన పట్ల ఆసక్తి పెరిగింది. అల్లాహ్ తాలా కూడ అనుగ్రహించాడు. వాస్తవానికి గతంలో వారు ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం కూడ చేశారు.

మరల యు,కే కు చెందిన ఒక మిత్రులు ఈ విధముగా తెల్పినారు. కొన్ని రోజుల క్రితం చందా తహ్‌రీకే జదీద్ చెల్లించమని నాకు గుర్తు చేయడం జరిగింది. అంతేగాకా గత సంవత్సరము నేను ఇంత మొత్తంలో చెల్లించానని కూడ తెలుపడం జరిగింది. అందుకు నేను గత సంవత్సరము కంటె కొద్ది మొత్తంలో పెంచుతూ నేను వాగ్దానం వ్రాయించాను. ఆ సమయంలో నా వద్ద డబ్బులు లేకుండెను. ఏ విధముగానైన చందా చెల్లించు మార్గమును స్వయముగా ఏర్పాటు చేయమని నేను అల్లాహ్ తాలాతో దుఆ చేయడం ప్రారంభించాను. తరువాత కొన్ని రోజులకు పన్నుల శాఖ నుండి నాకొక ఉత్తరం వచ్చినది. గడుస్తున్న సంవత్సరములో నేను అధికముగా పన్నులు చెల్లించినాని, కావున మిగిలిన డబ్బును వారు తిరిగి పంపుచున్నట్లు అందులో గలదు. స్వయముగా నేను అకౌంటెంట్‌ను. నాకు నేను చెల్లించు పన్నులను గూర్చి పూర్తి అవగాహన గలదు. అల్లాహ్ తాలా మహిమతో నాకు ఈ విధముగా చెల్లించు సౌకర్యమును ఏర్పాటు చేశాడు. ఎందుకనగా నా లెక్క ప్రకారం నేను పూర్తి పన్నును లెక్క ప్రకారమే చెల్లించాను. మరి కొన్ని రోజుల తరువాత సదర్ సాహెబ్ గారు స్వయముగా నాకు ఫోన్ చేసి, వఖ్ఫేజదీద్ చందా వాగ్దానమును, గత సంవత్సరము నేను చెల్లించిన చందాను గూర్చి పూర్తి వివరంగా తెల్పిరి. అందువలన నేను గత సంవత్సరము కన్న ఎక్కువగా చందా వాగ్దానము చేశాను. దైవిధకముగా ఆ సమయంలో కూడ నా వద్ద డబ్బులు లేకుండెను. ఇంతకు ముందు అల్లాహ్ తాలా పన్నును తిరిగి ఇచ్చి సహాయము అందించాడు, ఇప్పుడు ఏమి చేయాలని ఆలోచనలో పడ్డాను. మరల నేను దుఆ చేయడం ప్రారంభించాను. ఒక వారం రోజుల తరువాత నేను నా బిల్లు కాగితాలను పరిశీలిస్తుండగా ఒక బిల్లుకు ఒక ఆఫర్ కూడ ఉన్నట్లు కనిపించెను. నేను కంపని వారికి ఫోన్ చేయగా వారు నాకు ఒక ఫ్రీ ప్యాడ్ కార్డును తయారు చేసి పంపినారు. ఫలితముగా నేను చందా వఖ్ఫేజదీద్‌ను కూడ చెల్లించాను. ఈ విధముగా అల్లాహ్ తాలా నాకు చందావఖ్ఫే జదీద్ చెల్లించు మార్గమును కూడ సుమగం చేశాడు. ఇలా కేవలం అల్లాహ్ తాలా ఆఫ్రికా దేశాలలోనే ఇలాంటి ఉదాహరణలను నెలకొల్పడం లేదు, స్వచ్ఛమైన సంకల్పంతో చందా చెల్లించాలని ప్రయత్నించే ప్రతి ఒక్కరికి ఇలాంటి దృశ్యాలు చూపెట్టును.

బూకీనాఫాసూకు చెందిన మన ముబల్లిఘ్ గారు బషారత్అలి గారిట్లు వ్రాసిరి. బోరోమో ప్రాంతానికి చెందిన కోనే ఆదామా అనే ఒక నూతన అహ్మదీయునికి గత సంవత్సరము వఖ్ఫేజదీద్ చందాను గూర్చి తెలుపడం జరిగింది. అందుకు వారు ప్రతి సంవత్సరం వారి గ్రామ మౌల్వీ సాహెబ్ గారికి ఇచ్చినంత డబ్బును వారు చందా రూపంలో చెల్లించారు. ఇతడు ముసల్మానుడు, బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరినాడు. కావున గతంలో మౌల్వీలకు ఇచ్చినట్లుగా వఖ్ఫేజదీద్‌లో చందా చెల్లించాడు. ఈ విషయం వారి తండ్రికి తెలియగానే వారు కోపగ్రస్తులై తన భూమిలో నుండి కొంత భూమిని అతనికిచ్చి ఇంటి నుండి వేరు చేసెను. ఆ సంవత్సరం వారు పంటను పండించారు. కొన్ని చోట్ల వర్షాలు పడడం వలన పంటలు నాశనమైనాయి. ఈ క్రమంలోనే వారి బంధువులు మరియు తండ్రి గారి పంటలు అధిక నీరు వలన నాశనమైనాయి, కాని వీరి పంట పొలం నాశనం కాలేదు. ఆ తరువాత వీరు తమ తండ్రిగారి పొలంలో మరల పంట వేయుటకు సహకరించిరి. ఫలితముగా మంచి దిగుబడి వచ్చినది. వీరు అహ్మదీయులు కాని వీరి తండ్రిగారు ఇంకా అహ్మదియ్యత్‌ను స్వీకరించలేకుండిరి. అయినాను వారిట్లనిరి. నీవు నీ జమాఅత్ కు చెందా చెల్లించడం వలనే అల్లాహ్ తాలా నీపై తన అనుగ్రహంను కురిపించెను. వారి తండ్రి ఈ విషయాన్ని స్వీకరించిరి. పైగా మీ జమాఅత్ సత్యమైనది, కావున నీవు దానిపైనే నడుచుకోగలవని కూడ ప్రోత్సహించిరి. నేను కొన్ని అనివార్య కారణాల వలన నేను మౌల్వీని విడిచి రాలేనని బదులిచ్చెను. కొన్ని గత సాంప్రదాయాలు, పద్దతులు కొనసాగుచున్నందునే వారి కట్టుబడిలో ఉన్నారు. ఈ సంవత్సరము వీరు తమ చందాను రెట్టింపు చేసిరి.

గేంబియా కియాంగ్ జిల్లాకు చెందిన ఒక గ్రామానికి చెందిని విరోదులు జమాఅత్ సభ్యులను జమాఅత్ నుండి దూరం చేయాలని ప్రయత్నించారు. పైగా అహ్మదీయులందరిని అహ్మదియ్యత్ నుండి బయటికి తీసుకవచ్చెదనని వాగ్దానం చేసెను. ఫలితముగా జాలూ సాహెబ్ గారు అను నూతన అహ్మదీయుడు మౌల్వీ గారితో ఇట్లు తెలిపెను. వ్యతిరేకులు ఎరువువలే మనకు సహకరిస్తున్నారు. ఎందుకనగా ఈ వ్యతిరేకతకు ముందు నేను పూర్తిగా జమాఅత్ గూర్చి తెలుసుకోలేక పోయాను. కాని ఈ వ్యతిరేకత వలన నేను చందాలను చెల్లించడమే కాకుండా వసియ్యత్ వంటి శు భప్రదమైన వ్యవస్థలో కూడ భాగాసామ్యు డనయ్యాను. వ్యతిరేకులు అహ్మదీయులను అహ్మదియ్యత్ నుండి దూరం చేయాలని ప్రయత్నిస్తారు, కాని ఈ వ్యతిరేకత వలన చాలా మంది అహ్మదీయుల విశ్వాసం గతంలో కన్న ఎక్కువగా పటిష్టమవుతుంది. పటిష్టమైనది.

అదే విధముగా గని కనాకరి అనే ఒక దేశం గలదు. అకోబి గారు అనబడే ఒక మిత్రులు ఇట్లు తెల్పిరి. మిష్నరి ఇంచార్జ్ గారు గత సంవత్సరం నేను ఇచ్చినటువంటి వఖ్ఫేజదీద్ చందా ప్రసంగం మరియు విశ్వాసభరిత ఘటణలను గూర్చి ప్రస్తావించగా వారు విన్నారు. ఫలితముగా ఆ ప్రసంగం నాపై చాలా ప్రభావాన్ని చూపింది. మరుసటి రోజు నేను నా పనిపై సెరలేవన్‌కు బయలుదేరాను. నా వద్ద కేవలం ప్రయాణం కొరకు 300 డాలర్లు మాత్రమే ఉన్నవి. నాకు డబ్బులు చాలా అవసరం ఉన్నప్పటికి నేను నా డబ్బులో నుండి 100 డాలర్లను వేరు చేసి ఒక కవర్‌లో పెట్టి ఆ డబ్బును చందా వఖ్ఫేజదీద్‌లో చెల్లించాలని నిర్ణయించుకున్నాను. ఆ తరువాత నేను పనిలో నిమగ్నమయ్యాను, ఆ కవరును పంపించడం మరచిపోయాను. ఇది జరిగి సుమారు రెండు గంటలు గడిచింది. నేను నా కార్యాలయములో పని చేయుచుండగా ఒక వ్యక్తి నా వద్దకు వచ్చి ఒక కవరును అందిస్తూ దీనిని మీకు ఫలాన వ్యక్తి అందించమని తెలుపడం జరిగింది. నేను ఆ కవరు విప్పి చూడగా అందులో 300 డాలర్లు గలవు. అందులో గల ఒక లేఖలో నీవు ప్రయాణానికి వెళ్ళుచున్నావు కావున నీ ప్రయాణ ఖర్చుల కొరకు ఈ డబ్బును నీ వద్ద ఉంచుకోగలవని వ్రాసి ఉన్నది. అప్పుడు నాకు నేను ఆ కవరు పంపక ముందే అల్లాహ్ తాలా నాకు మూడు రెట్లు పెంచి తిరిగి ఇచ్చానాడనే విషయం గుర్తుకువచ్చినది. దేవుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రియమైన జమాఅత్‌లో చేరు భాగ్యం నాకు కల్పించందుకు దైవస్మరణతో నా మనస్సు నిండిపోయింది. ఈ విధముగా అల్లాహ్ తాలా విశ్వాసాన్ని పెంపొందిస్తాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా ధనము అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వచ్చునని తెల్పిన విషయం వారికి నెమ్మది నెమ్మదిగా అర్థమవుతుంది.

మరల బెనిన్‌కు చెందిన ప్రాంతములోని బుహికాన్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాస్తున్నారు. అబోమో జమాఅత్ సదర్ అహొూంగాన్ జీసెక్

గారిట్లు వ్రాసిరి. వారికి చాలా అప్పు ఉండెను, కాని వారు తీర్చలేకపోవుచున్నారు. ఆ సమయంలోనే మన ముఅల్లిమ్ గారు వఖ్ఫేజదీద్ చందాను గూర్చి శ్రద్ధను కల్పిస్తూ సంవత్సరం ముగిసిపోతుందని కూడ వారికి తెలియజేస్తూ, మీరు చెల్లించవలసిన చందా ఇంకా ఉన్నదని, త్వరత్వరగా చెల్లించమని వారికి తెల్పిరి. సదర్ సాహెబ్ ఇట్లనిరి. ఆ సమయంలో నా వద్ద డబ్బులు లేకుండెను, పైగా అప్పుకూడ తీర్చవలెను. అన్నిటికన్న ముఖ్యం వఖ్ఫేజదీద్ చందాను కూడ చెల్లించాలి. కావున తన వద్ద ఉన్నటువంటి 500ల ఫ్రాంక్‌లను వఖ్ఫేజదీద్ చందాలో చెల్లించి, అప్పు తీర్చు మార్గమును చూపించు దేవుడా అని దుఆ చేసుకుంటూ ఇంటికి బయలు దేరాను. మరల వారిట్లనిరి. మరుసటి రోజే నాకు ఒక పని దొరికినది. ఆ పని కొన్ని రోజుల వరకు కొనసాగును. ఆ పని చేయుటకు ఒప్పుకున్న డబ్బును చూసినచో నా అప్పు తీరిపోవడంతో పాటు మరి కొంత మిగులును. అందుకని నేను ఆ పని చేయుటకు ఒప్పందం కుదుర్చుకున్నాను. ఫలితముగా కొన్ని రోజులలోనే ఆ పని ముగిసింది. వచ్చిన డబ్బుతో అప్పు తీరిపోయినది, పైగా ఇంటికి కావలసిన సరుకులన్నింటిని నేను సమకూర్చుకున్నాను. ఇది చందా శుభమేనని నేను గ్రహించాను. వీరు ఈ పనులన్ని దైవికముగా జరిగినాయని భావించకుండా కేవలం అల్లాహ్ తాలాయే తమ కొరకు ఇలాంటి ఏర్పాట్లు చేశాడని భావించసాగారు.

మాలి ప్రాంతపు సికాసో ముబల్లిఘ్ం గారిట్లు వ్రాసిరి. అహ్మదియ్యత్‌ను స్వీకరించి, చందాలు చెల్లించడం ద్వారా ఒక అద్భుతమైన ఆనందాన్ని పొందుతున్నట్లు అక్కడి ఒక నూతన అహ్మదీయుడు అబూబకర్‌గారు తెల్పిరి. మరల వారిట్లనిరి. నా కుమారుడు ఒకరు ప్రతి సంవత్సరం వర్షాకాలంలో అనారోగ్యమునకు గురి అయ్యేవాడు. అతని వైద్య విషయంలో చాలా వరకు డబ్బు ఖర్చు అయ్యేది. ఫలితముగా ఇదొక సమస్యగా మారింది పైగా కుమారుడికి వైద్యం చేయించడం కొరకు సెలువులు కూడ తీసుకోవలసి వచ్చేది. కాని నేను క్రమం తప్పకుండా చందా చెల్లించడం మొదలు పెట్టగానే నా కుమారుడు అనారోగ్యంనకు గురి అవడం మానేశాడు. ఇది కేవలం అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయడం వలనే సాధ్యమైనదని తెల్పుటలో నాకు ఏ మాత్రం సంశయం లేదు.

అయివరి కోస్ట్ ప్రాంతానికి చెందిన సాన్ పాడ్రోకు చెందిన ముబల్లిఘ్ గారిట్లు తెల్పిరి. కాఁ ఎలిఫాఁ అనే ఒక గ్రామములో కొంతమందికి అహ్మదీయ్యత్ స్వీకరించు భాగ్యము లభించినది. 2018 నవంబర్‌లో నేను ఆ జమాఅత్‌ను సందర్శించుటకు వెళ్ళాను. అక్కడ ఒక రాత్రి గడిపాను. మధ్యరాత్రి వరకు ప్రచార సంభాషణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆ కార్యక్రమములో చుట్టు ప్రక్కల ఇండ్లకు చెందిన చాలా మంది ముస్లిములు కూడ పాల్గొన్నారు. ఉదయం వేళ ఒక అహ్మదీ మిత్రుని ఇంట్లోనే ఫజర్ నమాజ్ చదివినాము. ఆ సమయంలో అహ్మదీయులందరు పాల్గొన్నారు. నమాజ్ తరువాత దర్స్ బోధన చేయడం జరిగింది. ఆ బోధనలో వచ్చే నెలతో వఖ్ఫేజదీద్ చందా సంవత్సరం ముగియనున్నది కావున అహ్మదీయులందరు చందాలో భాగస్వాములు కావలెనని సూచించడం జరిగింది. బోధన తరువాత అహ్మదీయులు తమ గృహాలకు వెళ్ళిపోయారు. పేదవారు, చిన్న గ్రామానికి చెందినవారు, ఎక్కువకాకున్నను వారి సంఖ్య దృష్ట్యా సుమారు 5000ల ఫ్రాంక్‌లు చందాగా చెల్లించెదరని నేను భావించాను. మరల వారిట్లనిరి. నేను తిరిగి వచ్చేసమయంలో చూసిన దృశ్యాన్ని చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. ఒక మిత్రుడు నావద్దకు వచ్చి ప్రస్తుతం పంటలు ఇంకా చేతికి అందలేదు, పరిస్థితులు కూడ బాగా లేవు. కావున ఈ 17000 ఫ్రాంక్‌లను మా గ్రామము తరుపున చెల్లించుచున్నాము, మీరు ఏమి అనుకోవద్దు అని నాతో అంటూ, ఆపై మేము అధికముగా చెందాలు చెల్లించుటకు మాకు పనులు, మా పంటలు బాగా రావాలని దుఆ చేయండని విన్నవించుకొనెను.

భారత దేశము నుండి ఒక ఇన్స్‌పెక్టర్ ఇఖ్బాల్ గారిట్లు వ్రాసిరి. కామారెడ్డి జమాఅత్‌లో వఖ్ఫె జదీద్ చందా గురించి సూచించగా ఒక యువకుడు వెంటనే తన చందా మొత్తం చెల్లించెను. అనంతరం అదే రోజు అతనికి ఒక పెద్ద మొత్తము లభిస్తున్నట్లు సమాచారమందెను. ఇందుకై అతడు 8 సంవత్సరముల నుండి ఎదురుచూస్తుండెను. చాలా కాలం గడిచినందున ఇక ఆ డబ్బు లభించుననే ఆశ కూడ వారు కోల్పోయిరి. ఆ నగదు లభించడమే కాక అతని తాత్కాలిక ఉద్యోగము కూడ పర్మినెంట్‌గా మారెను. ఇందుకు వారు చాలా ఆనందపడి ఇట్లనిరి. ఇది అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినందున వెలువడిన మహిమ ఫలితమే. ఇక ముందు నేను ప్రతి సంవత్సరం నా 15 రోజుల వేతనంను చందా వఖ్ఫె జదీద్‌లో చెల్లిస్తానని తెలిపిరి.

తూర్పు యూరప్‌కు చెందిన రోమానియా ముబల్లిఘ్ ఫహీమ్ గారిట్లు వ్రాసిరి. ఒక అహ్మది వృత్తి రీత్యా టైలరింగ్ చేసేవారు. క్రమం తప్పకుండా చందా చెల్లించేవారు. చాలా ఉత్సాహంతో, వినమ్రతతో చందా చెల్లించేవారు. చందా గురించి వారికి గుర్తు చేయించే అవసరము ఎన్నడు రాలేదు. ఎల్లప్పుడు సమయానికి అనుకూలంగా చందాలు చెల్లించేవారు. చందా చెల్లించు విషయంలో కూడ జాగ్రతలు పాటించేవారు. ప్రతి సారి ఒక కవర్‌లో లేదా ఒక తెల్లని కాగితంలో పెట్టి చందా చెల్లించేవారు. ఆ కవర్‌పై ధనత్యాగమునకు చెందినకొన్ని పదాలు వ్రాసేవారు. వీరు నాకు ఒక లేఖ వ్రాసారు, ఆ లేఖను గూర్చియే మురబ్బి గారు తెల్పుచున్నారు. వారు తమ లేఖలో ఈ విధముగా వ్రాసారు. అల్లాహ్ తఆలా కృపానుసారము నేను చందా చెల్లించడం మొదలు పెట్టినప్పటి నుండి నా గిరాకి పెరిగిపోయింది. నేను దేవుని ప్రీతిని ఆశిస్తూ చందా చల్లించేవాడిని. ఆదాయములో అల్లాహ్ తఆలా ప్రత్యేక శుభము కలుగుచున్నది. ఒకవైపు నేను అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేస్తుండగా అల్లాహ్‌తాలా మరోవైపు నుండి రెట్టింపుతో నా జేబును నింపుచున్నాడు. ఎందుకనగా చందా చెల్లించిన తరువాత క్షణంలోనే నా వద్దకు ప్రజలు వస్తుంటారు. వీరు ఐరోపా దేశములలో వుంటున్నను, ప్రాపంచికములో జీవితము గుడుపుచున్నను అల్లాహ్ అహ్మదియ్యత్ వైపు తీసుకొచ్చెను. అనంతరం వారికి తన శుభములు ప్రసాదించి వారి విశ్వాసమును దృఢపరచెను.

భారత దేశము నుండి ఇన్స్‌పెక్టర్ సలీమ్ గారిట్లు వ్రాసిరి. జైపూర్ జమాఅత్‌కు చెందిన ఒక అహ్మది మిత్రులు ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేయుచున్నారు. మీ ఆదాయమును బట్టి మీ చందా 5 వేల రూ॥లు వుండవలెనని గత సం॥ చందా వఖ్ఫె జదీద్ గురించి వారికి సూచించబడెను. అందుకు వారు నేను ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేయుచున్నాను ఇంత చందా ఎలా చెల్లించగలను?అని అనిరి. అల్లాహ్ తఆలా కరుణించునని వారికి తెలుపబడెను. ఈ సం॥ వారిని మరల సంప్రదించుటకు వెళ్లగా వారు అదే పాఠశాలలో ప్రిన్సిపల్ కుర్చిలో కూర్చొనిరి. వారిట్లనిరి. చందా వలన అల్లాహ్ తఆలా ఎంతగా కరుణించెననగా నేను ఈ పాఠశాలను కొనుగోలు చేసినాను. అందుకు మన ఇన్స్‌పెక్టర్ గారు, అలా అయినచో మీరు మీ వాగ్దానాన్ని రెట్టింపు చేసినచో అల్లాహ్ తాలా మరికొన్ని పాఠశాలలను కొనుగోలు చేయు భాగ్యంను కల్పించునుకదా? అని వారిని ప్రోత్సహించిరి. అందుకు వారు మరొక పాఠశాలను కూడ కొనుగోలు చేయు కార్యక్రమం కొనసాగుచున్నది. కావున ఇంతకు ముందే వారు ఫోన్ చేసి పాఠశాల తాళపు చెవులను తీసుకొని వెళ్ళమని చెప్పారని తెలుపడం జరిగింది. మన ఇన్స్‌పెక్టర్ గారిట్లనిరి. ఇప్పుడు వారి వద్ద నాలుగు పాఠశాలలున్నవి. రేకులతో వున్న వారి గృహము ఇప్పుడు మూడుంతస్థుల భనవముగా మారినది. అందులోని ఒక అంతస్థును వారు జుమా నమాజ్ కొరకు కేటాయించారు. అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినందుకు మాత్రమే వారికీ శుభములు కలిగినవి. దీన వలన వారి విశ్వాసము కూడ చాలా పెరిగినది.

లైబీరియా అమీర్ గారిట్లు తెల్పిరి. సూకుర్ టౌన్ అనే గ్రామానికి డిసంబర్ మాసంలో మా ప్రచార కమిటి చేరుకున్నది. ఈ గ్రామము మన్రోవియా పట్టణానికి దూరముగా ఏమి లేదు. కాని నేటి సౌకర్యాల దృష్ట్యా చాలా వెనుకబడి ఉన్నది. రోడ్డు మార్గాలు సరిగా లేవు. అక్కడి చేరుకోవడానికి త్రాళ్ళతొ, కర్రలతో చేసినటువంటి మూడు వంతెనలను దాటవలసి వచ్చును. నమాజ్ తరువాత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశమును చేరవేసినాము. జమాఅత్ అహ్మదియ్య లక్ష్యమును, ఉద్దేశమును గూర్చి కూడ వారికి తెలియజేశాము. వీటి తరువాత ఆ గ్రామానికి చేందిన తాపిమేస్రి ఉస్మాన్ కుమార్ లేచి నిలబడి ఒక స్వప్నాన్ని వినిపించెను. నేను కొన్ని రోజుల క్రితం ఒక స్వప్నంను చూశాను. అందులో ఆకాశం క్రిందపడి పోయినది. నలువైపుల రోధనలు మిన్నంటాయి. అంతలోనే మార్గమధ్యలో ఒక వాహనం నిలబడి ఉంటుంది. అందులోని కొందరు తెలుపు రంగు గలవారు మీకు శుభములు కల్పించబడును మావైపు రండి అని మమ్మ పిలువడం జరుగుతుంది. అంతటితో ఈ స్వప్నం పూర్తి అయిపోయినది.

ఇలాంటి స్వప్నం ఎందుకు వచ్చిందని? దీనిఅర్థమేమిటి? అని నేను ఆలోచనలో పడ్డాను. ఆ స్వప్నానికి అర్థం ఇదేనని మీరు వచ్చిన తరువాత తెలిసింది. నాకు చాలా సంవత్సరాలు వచ్చాయి. నేను మొదటి సారిగా అఫ్రికేతరులను, తెలుపు రంగు గలవారిని ఇస్లాంను గూర్చి ప్రచారం చేయడం మొదటిసారిగా చూస్తున్నాను. ఫలితముగా అక్కడ ఉన్నటువంటి వారందరు బైఅత్ చేయుటకు నిశ్చయించుకొనిరి. వారు బైఅత్ చేయగానే వారికి వఖ్ఫేజదీద్ చందాను గూర్చి తెల్పుచూ ఇది చివరి మాసమని తెల్పినాము. అందుకు వారు చందా చెల్లించడంతోపాటు విశ్వాసంను స్వచ్ఛతను ప్రదర్శించారు.

నదర్ లజ్న కెనడా ఇట్లు వ్రాసిరి. ఒక మజ్లిస్‌ను సందర్శించుచుండగా ఒక మహిళ ఇట్లు తెలిపెను. నా కుమార్తెకు పాఠశాల తరపున 80 డాలర్ల బహుమతి లభించినది. దానితో ఒక వస్తువు కొనాలని ఆ విద్యార్థిని భావించెను. కాని వఖ్ఫె జదీద్ కార్యదర్శి పిలుపు ఇచ్చినందున ఆ నగదును మొత్తం చందాలో చెల్లించినది. అల్లాహ్ తఆలా కూడ ఆ విద్యార్థిని ఎలా కరుణించెననగా మరుసటి రోజు అబ్దుస్సలాం సైన్స్ ఫేర్‌లో ఆ విద్యార్థికి ప్రథమ బహుమతి లభించెను. తద్వారా 300 డాలర్ల బహుమానము లభించెను. ఇలా అల్లాహ్ తఆలా ఆ అమ్మాయి విశ్వాసము, నమ్మకమును మరింత దృఢపరచెను.

ఇప్పుడొక క్రొత్త ఆట *fortniht* (ఫోర్ట్ నైట్) మొదలైనది. కొందరు పిల్లలు ఈ ఆటలో చాలా పెద్ద నగదును కోల్పోతున్నారు. కావున తల్లిదండ్రులు, ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య ఉపశాఖలు కూడ వారిని నివారించవలెను. ఎందుకనగా ఒక్కొక్క అడుగు తర్వాత ముందుకు వెళ్ళుటకు కార్డులు తీసుకుంటారు. ఇందుకు డబ్బులు ఖర్చు చేస్తారు. కొన్ని రోజుల క్రితం ఒక ఆర్టికల్ కూడ ప్రచురించబడింది. అందులో ఈ విధముగా గలదు. కొందరు వ్యక్తులు, కొన్ని బంధాలు ప్రత్యేకముగా పిల్లలను ఈ ఆటల వైపు మళ్ళించుటకు ఏర్పడ్డాయి. వి పిల్లలతో సంప్రదింపులు జరుపుతూ వారికి కార్డు ఇచ్చే క్రమమంలో వారి తల్లిదండ్రుల బ్యాంక్ అకౌంట్‌ను తీసుకొంటున్నారు. కొన్ని రోజుల తరువాత వారి అకౌంట్‌లోడబ్బులు లేవనే విషయం వారికి తల్లిదండ్రులకు తెలుస్తుంది. పిల్లలకు ఈ ఆట ఒక విషపూరిత వ్యసనంగా మారుచున్నది. వారి సమయము మాత్రమే వృథా కాక తప్పుడు ఆలోచనలు కూడ పిల్లలలో కలుగుచున్నవి. కొందరు తల్లిదండ్రులకు కూడ నష్టము కలుగుచున్నది. దీని నుండి దూరముండవలెను. అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేయాలని ప్రత్యేకంగా వఖ్ఫె జదీద్‌లో ఖర్చు చేయాలని అల్లాహ్ తఆలా సూచించిన విషయమును వారికి గుర్తు చేయుచుండవలెను.

భారత దేశములోని కర్ణాటక రాష్ట్రము నుండి ఒక ఇన్స్‌పెక్టర్ గారిట్లు వ్రాసిరి. ఒక శిక్షణ శిభిరం నిర్వహించబడెను. అందులో నాయిబ్ నాజిమ్‌తో కలిసి నేను కూడ పాల్గొంటిని. నాయిబ్ నాజిమ్ గారు స్థానిక ముఅల్లిమ్ గారి గృహములో మాట్లాడుచు ఈ సంవత్సరం కేరళలో తీవ్రమైన వర్షము వలన చాలా నష్టము వాటిల్లినది. అందుకే వఖ్ఫె జదీద్ చందా వసూలు విషయములో ఇబ్బందులు ఏర్పడుచున్నవి అని తెలిపిరి. ఆ తరువాత వారు అక్కడి నుండి తిరిగి వెళ్ళుచుండగా ముఅల్లిమ్ గారి పిల్లలకు ఒక్కొ వంద రూ॥ కానుకగా ఇచ్చిరి. రెండవ సారి నేను ఆ జమాఅత్‌లో పర్యటించగా ముఅల్లిమ్ గారి ఇద్దరు కుమార్తెలు వారికి కానుకగా లభించిన ఆ 200 రూపాయలను వఖ్ఫె జదీద్‌లో చెల్లించిరి. వరద వలన కేరళలో పరిస్థితులు మంచిగా లేనందున మీరు మా తరపున ఈ చందాను స్వీకరించండి అని వేడుకొనిరి. చిన్న వయస్కులైనను వారి దృష్టిలో చందా ప్రాముఖ్యత ఎక్కువ యుండెను.

యు.కే జమాఅత్ నుండి ఒక మహిళ ఇట్లు తెల్పిరి. 2010లో అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము నాకు లభించింది. బైఅత్ చేసిన తరువాత మా కుటుంబ సభ్యులు ఇంటి నుండి నన్ను బయటికి వెళ్ళగొట్టారు. ఆ సమయంలో నాకు ఉద్యోగం కూడ లేకుండెను. చందా చెల్లించలేక పోయినందుకు నాకు సిగ్గుగా ఉండేది. మొదటి సంవత్సరం నూతన అహ్మదీయులకు చందా చెల్లించవలసిన అవసరం కూడ లేకుండెను. అయినా కూడ నాకు చాలా భాద వేసింది. కావున నాకు ఉధ్యోగం లభించిన వెంటనే నేను బైఅత్ చేసిన రోజు నుండి అప్పటి వరకు నేను చందా చెల్లించెదనని వాగ్దానము చేశాను. కొన్ని రోజుల తరువాత నాకు ఉద్యోగం లభించినది. నేను చందా చెల్లించడం ప్రారంభించాను. చందా చెల్లించడం ప్రారంభించిన నాటి నుండి మూడు సార్లు పదోన్నతి లభించినది. నేను బైఅత్ చేసిన నాటి నుండి నా తల్లిదండ్రలు నాతో మాట్లేడేవారు కాదు , కాని కొన్ని రోజుల క్రితం వారు కూడ మాట్లాడడానికి ముందుకు వచ్చారు. సత్సంబంధాలు నెలకొన్నాయి. తల్లిదండ్రులు కూడ చక్కగా వ్యవహరించడం ప్రారంభించారు. నా వివాహం కూడ జరిగింది. నేను కోరుకున్న ప్రతి ఒక్కటి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన లభించినది.

లైబిరియా నుండి కేప్ మౌంట్ కావూంటికి చెందిన ప్రాంతీయ ముఅల్లిమ్ గారు ఇట్లు వ్రాసిరి. నగ్‌బీనా జమాఅత్‌లో వఖ్ఫేజదీద్ చందాను గూర్చి ప్రోత్సహించడం జరిగింది. కొన్ని రోజుల తరువాత ఒక స్వచ్ఛత గల అహ్మదీ మహిళ మోసూ మకారా గారు ఇట్లు తెల్పిరి. మీరు ధనత్యాగపు ప్రాముఖ్యతను గూర్చి తెల్పుచూ వఖ్ఫేజదీద్ చందాను గూర్చి తెల్పినప్పుడు అక్కడ ఉన్నవారందరు చందా చెల్లించుచుండిరి కాని ఆ సమయంలో నా వద్ద డబ్బులు లేకుండెను. అందువలన నేను ఆ సమయంలో చందా చెల్లించలేకపోయాను. మీరు మరల వచ్చినట్లుగా, నేను వంద లైబీరియన్ డాలర్లు చందా ఇచ్చినట్లుగా నిన్న రాత్రి నేనొక స్వప్నం చూశాను. నా వద్ద డబ్బులు లేకుండెను. అలాంటిది నేను చందా ఎలా చెల్లించానని ఉదయం మేలుకొనగానే నేను ఆశ్చర్యపోయాను. కాని దేవుని అనుగ్రహం ఎంత గొప్పదనగా కొద్ది సేపటి క్రితమే నా కుమారుడు నావద్దకు చూడడానికి వచ్చి నాకు 500 లైబీరియన్ డాలర్లు ఇచ్చినాడు. కావున నేను నా స్వప్నంను పూర్తి చేయుటకు వంద లైబీరిన్ డాలర్లను చెల్లించుటకు వచ్చానని తెల్పిరి.

ఇలాంటి ఎన్నో సంఘటణలు గలవు. చాలా మంది మహిళలు పురుషులు చందా చెల్లించునట్లుగా సంస్కరించినట్లు ఎన్నో ఘటణలు గలవు. వారి భర్తలను చందా చెల్లించమని ప్రోత్సహిస్తుంటారు, పైగా వారికి చందా ప్రాముఖ్యతను గూర్చి తెలుపడం జరుగుతుంది.

వ్యవసాయం చేస్తున్నటు వంటి గనికరీకి చెందిన సదర్ జమాఅత్ అబూబకర్ గారు ఇట్లు వ్రాసిరి. అహ్మదీయత్ స్వీకరించిన తరువాత చాలా మంది ముబల్లిఘ్‌లు, ముఅల్లిములు చందా ప్రాముఖ్యతలను గూర్చి అనేక సార్లు తెలుపడం జరిగింది. అయినా కూడ నేను కొద్ది మొత్తంలోనే చందా చెల్లించేవాడిని. కాని నా భార్య మాత్రం క్రమం తప్పకుండా చందా చెల్లిస్తుండేది. నన్ను కూడ క్రమం తప్పకుండా చందా చెల్లించమని ప్రోత్సహించేవారు. అందుకు నేను నా వద్ద డబ్బులు ఉన్నప్పుడు నేను చందా ఇచ్చేదను అని మాట మార్చేవాడిని. అందుకు నా భార్య మనం అల్లాహ్ తాలా హక్కును చెల్లించినప్పుడే మనకు చాలా డబ్బులు సమకూరునని వాదించేది. ఈ విధముగా నాభార్య నాతో బలవంతముగా క్రమం తప్పకుండా చందా చెల్లింపజేసేది. కొన్ని రోజులలోనే నేను అల్లాహ్ తాలా అనుగ్రహంను వర్షం వలె వర్షించుటకు చూశాను. నా కన్న ఎక్కువ చదువుకున్న వారికి, ఎక్కువ అనుభవం ఉన్నవారికి కూడ చేకూరనంత పంట అల్లాహ్ తాలా నాకు అందించినాడు. అప్పటి నుండి నేను లోకల్ మిష్నరికి చందా చెల్లించి రషీద్ తీసుకున్న తరువాతనే ఇంటికి పంటను తీసుకవచ్చేవాడిని.






అయివరి కోస్ట్ రీజన్ ముబల్లిఘ్ గారిట్లు వ్రాసిరి. జాబులూ సాహెబ్ అనే మిత్రులు స్వప్నం ద్వారా అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యమును పొందిరి. బైఅత్ చేసిన తరువాత క్రమం తప్పకుండా జమా ప్రసంగాలు వినేవారు. ఎంతో ఉత్సాహావంతులైన ప్రచార కర్తగా కూడ వ్యవహరించేవారు. స్వంత ఖర్చులతో జమాఅత్ పుస్తకాలను కొనుగోలు చేసి అహ్మదీయేతరులకు పంచిపెట్టేవారు. జాబులూ గారు ఒక హోటల్‌లో ఉన్నత స్థాయలో పని చేసేవారు. కాని ప్రస్థుతం వారు నిరుద్యోగులు. వారి భార్య వారి ఇంటి ఖర్చులను చెల్లించుటలో సహకరిస్తుంటుంది. ఒకరోజు వారు ఫోన్ చేసి నేను 30వేల ఫ్రాంక్ సీఫాలను చందా వఖ్ఫే జదీద్ కోసం పంపుచున్నానని తెల్పిరి. అందుకు నేను వారి కుటుంబ పరిస్థితులను గూర్చి తెలిసినవాడిని కావున పర్వాలేదు మీరు అంతగా చెల్లించవలసిన అవసరం లేదు, కొంచం తక్కువగా చెల్లించవచ్చును, ఎందుకనగా జల్సా సాలాన కూడ వస్తుంది కదా అని సలహా ఇచ్చాను. అందుకు వారు సమాధానముగా నేను కూడ నా భార్యతో మనం 20వేల ఫ్రాంక్ సాఫాలను చందాగా చెల్లించెదమని సలహా ఇచ్చాను. కాని నా భార్య 30వేల ఫ్రాంక్ సీఫాలు చెల్లించాలని పట్టు పట్టినదని తెల్పిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు జల్సాలో కూడ పాల్గొన్నారు. ఇలా అనేక చోట్ల మహిళలు తమ భర్తలతో ధనత్యాగం చేయించుటలో ముందున్నారు.

ఆస్ట్రేలియా జమాఅత్ అధ్యక్షులు ఇట్లు వ్రాసిరి. ఒక వినమ్రులైన మిత్రులు తమ చందా వఖ్ఫె జదీద్ చెల్లించిరి. కాని జమాఅత్ బకాయా చెల్లించుటకు వారిని మరల మేము కోరతిమి. అందుకు వారు పెద్ద నగదును చెల్లించిరి. మరుసటి రోజు వారు ఫోన్ చేసి చాలా భావోద్వేగముతో ఇట్లు తెలిపిరి. నేను వఖ్ఫె జదీద్‌లో చెల్లించిన చందాను అల్లాహ్ తఆలా నాకు ఒక్క రోజులోనే తిరిగిచ్చెను. నేను గత 3 సంవత్సరముల నుండి ఒక ఫుడ్ టెక్ ఒవె నడుపుచున్నాను. ఈ సారి చందా చెల్లించిన తర్వాత వచ్చిన గిరాకి గత మూడు సం॥ల నుండి ఎన్నడు రాలేదు.

అదే విధముగా ఇండోనేషియాకు చెందిన ఒక సంఘటణ గలదు. విశ్వాసంపై పటిష్టంగా ఉండుటకు ఇదొక ఆశర్చచకితులను చేయు ఘటణ. ఇండోనేషియాకు చెందిన ఒక నూతన అహ్మదీయుడు 2016లో బైఅత్ చేశాడు. బైఅత్ చేసిన తరువాత వారి కుటుంబ సభ్యుల నుండి పొరుగు వారి నుండి చాలా ఇబ్బందులు ఎదురైనాయి. ఒకరోజు వారి కుటుంబ సభ్యులు అతనిని చావ బాదారు, అతనిని జమాఅత్ వీడునట్లు చేశారు. అతనిని ముబల్లిఘ్‌తో కలువకుండా గృహ నిర్భందం చేశారు. అందుకని వారు చాటుగా ముబల్లిఘ్‌ను కలిసేవారు. ఆ సమయంలో మన ముబల్లిఘ్ గారు జమాఅత్‌లోకి చేరిన తరువాత త్యాగాలు చేయవలసి ఉంటుంది, కావున ఇకపై ఏమి చేయాలో మీరే నిర్ణయించుకోండి అని తెల్పినారు. అందుకు వారు ఎంత తీవ్రత ఎదురైనను నేను అన్ని రకాల త్యాగాలకు సిద్ధముగా ఉన్నానని సమాధానమిచ్చిరి. అప్పుడు మౌల్వీ సాహెబ్ గారు చందా ప్రాముఖ్యతను వారికి తెలియపర్చిరి. వాస్తవానికి వారు బైఅత్ చేసిన మొదటి నెల నుండి చందా చెల్లించుచుండిరి. వారికి ఉద్యోగం కూడ లేకుండెను. అయినా కూడ వారు చిన్న చిన్న పనులు చేసి వచ్చిన దానిలో నుండి కొంత మొత్తాన్ని చందా రూపంలో చెల్లించేవారు. రాత్రివేళలో చాటుగా మిషన్ హౌజ్ వస్తుంటారు. తాను మిషన్ హౌజ్‌కు రావడం ఎవరు చూడకూడదని మిషన్ రావడానికి ముందు వారు గ్రామములో ఒకటి రెండు చక్కర్లు కొట్టేవారు. ఇలాంటి పరిస్థితులలో కూడ వారు మిషన్ హౌజ్ వచ్చేవారు, చందాలను కూడ క్రమం తప్పకుండా ఇచ్చేవారు.

అహ్మదియేతరులకు కూడ అల్లాహ్ తాలా ఏ విధముగా మహిమను చూపుతాడో తెలియజేయు మరొక ఘటణ ఇలా గలదు. మాలి జమాఅత్‌కు చెందిన ముబల్లిఘ్ గారు ఈ విధముగా వ్రాసారు. వఖ్ఫేజదీద్‌ను గూర్చి నేను ప్రసంగించిన జుమా ప్రసంగం అహ్మదియ్య కీతా అనే శీర్షికపై రేడియాలో ప్రసారమవుచుండెను. గత సంవత్సరపు జుమా ప్రసంగపు రికార్డింగ్ ప్రసారం చేయసాగిరి. ఆ సమయంలోనే మాలి నుండి 45 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి ఒక గ్రామ సర్పంచి ఫోన్ చేసి వారి గ్రామములో ప్రచారం కోసం అహ్వానించిరి. వారి ఆహ్వానం మేరకు మేము వారి గ్రామానికి వెళ్లగా ఆ గ్రామ సర్పంచ్ ఎంతో ఉద్వేగానికి లోనై ఇలా తెల్పిరి. వర్తమాన ఖలీఫా గారు వివిద దేశాలలో గల అహ్మదీయుల విశ్వాసభరిత ఘటణలను వఖ్ఫేజదీద్ ప్రసంగంలో ప్రస్తావిస్తున్నప్పుడు మాలో ఏదో తెలియని విచిత్ర అనుభూతి కల్గింది. అందుకే ఇంతటి పవిత్రమైన, అద్భుతమైన చందాలలో మేమెందుకు భాగాస్వాములం కాలేకపోయామా అని మాకు బాధ కల్గింది, అందుకే మీకు ఫోన్ చేసి రప్పించుకున్నాము అని సమాధానమిచ్చిరి. అక్కడి గ్రామాలలో అహ్మదీయుల గృహాలలో టీ.వీలు ఉన్నాయి, వారు క్రమం తప్పకుండా ఎం.టి.ఏలో జుమా ప్రసంగాలు చూస్తుంటారు, వింటూ ఉంటారు. అంతేగాని వారు కేవలం రేడియోలనే వినరు. ఆ సందర్భములో ప్రచార కార్యక్రమమునకు పూనుకున్నారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆ ఒక్కరోజునే 85 మంది బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వెంటనే ఆ గ్రామ ప్రజలు మక్కజొన్నలతో కూడిన ఒక బస్తాను మరియు వెయ్యి ఫ్రాంక్‌సాఫాలను వఖ్ఫేజదీద్ చందాగా చెల్లించారు. అల్లాహ్ తాలా చిత్రవిత్రమైన విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశాన్ని ప్రజలకు చేరవేయుడవే గాకుండా వారిలో నుండే సహాయకులను సిద్ధం చేస్తున్నాడు.

అదే విధముగా బెనీన్‌కు చెందిన లోకూసా రీజన్‌కు చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి. ఒక అహ్మదీ గ్రామములో వఖ్ఫేజదీద్ చందాను గూర్చి అహ్మదీయులకు వివరించడం జరిగింది. కొన్ని రోజుల తరువాత మా ప్రాంతంలో జల్సా కూడ నిర్వహించ బడుచుండెను. అందులో పాల్గొనుటకు కూడ వారిని అహ్వానించడం జరిగింది. ఆ సమయంలో జమాఅత్ సదర్ ఘఫ్ఫార్ గారు మా వద్దకు వచ్చి ఇట్లనిరి. నేను జల్సా సాలానలో పాల్గొనుటకు కొంత ధనమును ప్రోగుచేశాను. కాని చందా చెల్లించడం కూడ అనివార్యము. ఇందుకై ఏమి చేయాలి? అని ప్రశ్నించిరి. అందుకు నేను ముందుగా మీరు జల్సాలో పాల్గొనండి, తరువాత చందాను చెల్లించండి అల్లాహ్ తాలా తప్పక ఏదో విధముగా సహకరించునని సమాధానమిచ్చాను. ఆ తరువాత వారు జల్సాలో నన్ను కలసినప్పుడు వారు కొంత నగదును నాకు అప్పగించి, ఇది నా చందా దీనిని స్వీకరించండి అని విన్నవించిరి. అందుకు నేను సెక్రటరి మాల్‌కు వీరి చందా తీసుకొని వారికి రసీద్ ఇవ్వండని సూచించాను. అప్పుడు సెక్రటరి మాల్ ఘఫ్ఫార్ గారు జల్సా కోసం ప్రోగు చేసుకున్న నగదునే చందాగా చెల్లించారు, వారు మరియు వారి కుటుంబ సభ్యులు కలసి కాలి నడకన జల్సా పాల్గొనుటకు 15 కిలో మీటర్లు నడుచుకుంటూ వచ్చారు అని తెల్పిరి.

అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అందించిన అనుచరులు వీరు. వీరు అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలను ఆలకించి తమను తాము పరిశుద్ధింప జేసుకొనుటకు మరియు అన్ని రకాల త్యాగాలను చేయుటకు ఎల్లప్పుడు సిద్దంగా ఉంటారు. వాప్తవానికి కూడ ఇలాంటి వారే బైఅత్ వాక్కులను నెరవేర్చినవారు అనబడుదురు. ఒకవేళ అల్లాహ్ తాలా ఈ అంధులకు జ్ఞాన అందులైన వీరికి జ్ఞానాన్ని ఇచ్చినచో అహ్మదీయులు స్వచ్ఛత, వినమ్రత , వారి త్యాగాలు వారికి వాస్తవం తెలిసివచ్చును. ఇది అల్లాహ్ తాలావైపు నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కు అందిచున్న సహాయ సహకారములు కావా?. ఒకవేళ వీరికి జ్ఞానం ఉన్నచో ఇవి అల్లాహ్ తాలా

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

**దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)**

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

**దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)**

వైపు నుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అందుచున్న సహాయ సహకారములని వారు కూడ గుర్తించెదరు. వే సాక్షాలుగా నిలుచును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను ముందుకు తీసుకపోవుటకు వచ్చినటువంటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ బోధనలను ప్రపంచములో వ్యాపింప జేయుటకు వచ్చినారు. ఒకవేళ ముసల్మానులు ఈ విషయాన్ని గుర్తించినచో, వాస్తవాన్ని గ్రహించినచో అల్లాహ్ తాలా అనుగ్రహం వలన త్వరలో ముసల్మానులు ప్రపంచంపై విజయాన్ని సాధించెదరు. ముసల్మానులపై చేస్తున్నటువంటి హేళన, అపవాదులు అన్ని క్షణాలలోనే మారిపోవును ఇన్షా అల్లాహ్. మొత్తానికి మనం మన లను సంస్కరించుకోవాలి. అల్లాహ్ తాలా ముందు మోకరిల్లుటకు ప్రయత్నించాలి. ఎక్కువగా ప్రచారం చేయుటకు ప్రయత్నించాలి. త్యాగ్యాలు చేయుటకు సిద్ధంగా ఉండాలి. ఇస్లాం యొక్క వాస్తవాన్ని ప్రపంచానికి చాటిచెప్పాలి.

ఇప్పుడు నేను గత సంవత్సరపు కొన్ని వివరములు తెలుపుతాను. అల్లాహ్ తఆలా కృపానుసారము వక్ఫె జదీద్ 61వ సం॥ 31 డిసెంబర్ 2018 తేదీన ముగిసినది. ఇందులో అహ్మదియ్య జమాఅత్ సభ్యులు 91 లక్షల 34 వేల పౌండ్లు త్యాగము చేయు అనుగ్రహము పొందిరి. గత సం॥ కంటే ఇది 2 లక్షల 71 వేల పౌండ్లు అధికం. పాకిస్తాన్ తన స్థానమును నిలబెట్టుకొనెను. దానిని విడిచిన తర్వాత మొదటి 10 దేశములిట్లు గలవు. ఇంగ్లాండ్ ప్రథమ స్థానము, తహరీకే జదీద్‌లో జర్మనీ మొదటి స్థానములో ఉండగా, ఇక్కడి అమీర్ సాహెబ్ గారు వక్ఫేజదీద్‌లో ఇన్షా అల్లాహ్ మొదటి స్థానంలో ఉంటామని వాగ్దానం చేశారు, అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా కష్టపడి చాలా వ్యత్యాసంతో ముందంజలోకి వచ్చారు. అల్లాహ్ తాలా జమాఅత్ సభ్యుల ధన, మాన ప్రాణంలో శు భములు కల్గించుగాకా, రాబోవు కాలంలో కూడ వీరు ఇదే విధముగా ముందంజలో ఉందురు గాకా!, జర్మనీ రెండవ, అనంతరం అమెరికా గలదు. కెనడా నాలుగవ స్థానంలో గలదు. ఈ సందర్భమున నేను అమెరికా వారికి తెలియ జేయునదేమనగా అమెరికా మరియు కెనడాల మధ్య కేవలం కొద్ది పాటి వ్యత్యాసం మాత్రమే గలదు. గతంలో వీరు మొదటి స్థానంలో ఉండేవారు, ఇప్పుడు మూడవ స్థానానికి చేరుకున్నారు, ఒకవేళ సరిగా ప్రయత్నించనిచో ఇంకా క్రిందికి వెళ్ళే అవకాశాలు గలవు. అనంతరం భారత దేశము, ఆస్ట్రేలియా, ఇండోనేషియా, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్, అనంతరం ఘానా మరల మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్ గలదు.

వ్యక్తిగత చందాల నిష్పత్తి దృష్ట్యా చూసినచో అమెరికా మొదటి స్థానంలో , స్విర్జర్‌లాండ్ రెండవ స్థానంలో, అస్ట్రేలియా మూడవ స్థానంలో గలవు.

ఆఫ్రికాలో సామూహికముగా చూసినచో ఘానా మొదటి స్థానంలో, మారిషెస్, నైజీరియా, తంజానియా, బుకీనాఫాసు, బెనీన్.

అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సం॥ వక్ఫె జదీద్‌లో 17 లక్షల 32 వేల సభ్యులు పాల్గొన్నారు. ఈ సం॥ పెరిగిన వారి సంఖ్య ఒక లక్ష 23 వేలు. సభ్యుల పెరుగుదలలో చాలా బాగా కృషి చేసిన దేశాలు ఈ విధముగా గలవు. నైజీరియా, సెరిలేవన్, కేమ్రూన్, బెనీన్, గేంబియా, కోంగూ కంషాసా, తంజానియా, లైబేరియా, సెనిగాల్.

వక్ఫేజదీద్‌లో యువకుల మరియు పిల్లల చందాలు వేరు వేరుగా సేకరించడం జరుగుతుంది. పాకిస్తాన్ మరియు కెనడాలో కూడ ఈ విధానం ప్రారంభమైనది. ఈ యువ త్యాగమూర్తులలో పాకిస్తాన్‌కు చెందిన మొదటి మూడు జమాఅత్‌లు ఈ విధముగా గలవు. లాహోర్, రబ్వా, కరాచి. జిల్లాల వారిగా చూసినచో సియాల్‌కోట్, ఇస్లామాబాద్, ఫైసలాబాద్, రావల్ పిండి, సర్గోదా, గుజ్రాన్‌వాలా, ముల్తాన్, హైద్రాబాద్, మీరుపూర్ ఖాస్, చివరిలో ఢేరా ఘాజి ఖాన్.

పిల్లల త్యాగ స్ఫూర్తి దృష్ట్యా పాకిస్తాన్‌కు చెందిన మొదటి మూడు జమాఅత్‌లు లాహోర్, కరాచి, రబ్వా. జిల్లాలా వారిగా చూసినచో ఇస్లామాబాద్, సియాల్‌కోట్, రావల్‌పిండి, సర్గోదా, గుజ్రాన్ వాలా, హైద్రాబాద్, డేరా ఘాజి ఖాన్, షేకూపూర, ఉమర్‌కోట్, నన్‌కానా సాహెబ్.

వసూలు పరంగా ఇంగ్లాండ్‌కు చెందిన మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. వసెస్టర్ పార్క్, మస్జిద్ ఫజల్, బ్రిమింగం సౌత్, జిలింగం, బ్రిమింగం వెస్ట్, ఇస్లామాబాద్, హైయేజ్, బ్రాడ్‌ఫోర్డ్ నార్త్, న్యూ మోల్డన్. గ్లాస్కో.

ప్రాంతాల వారిగా చూసినచో లండన్ బి, లండన్ ఏ, మిండ్‌లాండ్, నార్త్ ఈస్ట్, మిడిల్‌సెక్స్‌లు గలవు.

బ్రిటన్‌లో బాలల కార్యాలయం ప్రకారం చూసినచో బ్రాడ్‌ఫోర్డ్ సౌత్, సర్‌బటన్, గ్లాస్కో, రోహెంటన్ వాలూ, ఇస్లామాబాద్, రోహంటన్, మిటచం పార్క్, బెటర్ సీ, మోల్డన్ మేనర్, మాస్కూవెస్ట్.

జర్మనికి చెందిన మొదటి 5 అమీరుల ప్రాంతాలు ఈవిధముగా గలవు. హెంబర్గ్, ప్రాంక్‌ఫోర్ట్, వేజ్‌బదన్, మోర్‌ఫెలదన్ వాల్‌డ్రాఫ్, డెటసన్ బాగ్.

వసూలు పరంగా అమెరికాకు చెందిన మొదటి 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. సిలికాన్ వేలి, సియాటెల్, డెట్రాయిట్, సిల్వర్ స్ప్రింగ్, సెంట్రల్ వర్జీనియా, బూస్టన్, డెలీస్, లోరల్, జార్జియా కెరోలినా, యార్క్.

వసూలు పరంగా కెనడాకు చెందిన అగ్రస్థాన జమాఅత్‌లు ఇలా గలవు. వగాన్, కేల్‌గిరి, పీస్ విలేజ్, బ్రాంటన్, వెంకోవెర్.

10 మొదటి జమాఅత్‌లు ఈ విధముగా గలవు. దర్హం, విండసర్, బ్రాండ్‌ఫోర్డ్, ఎడ్‌మెంటన్ వెస్ట్, సస్కాటౌన్ నార్త్, సస్కాటౌన్ సౌత్, మౌంట్రియాల్‌వెస్ట్, మిల్టెన్ వెస్ట్, హెమిల్టన్ వేస్ట్, ఎబాట్స్‌ఫోర్డ్.

బాలల కార్యలయం ప్రకారం మొదటి 5 జమాఅత్‌లు ఈ విధముగా గలవు. దర్హం, మిల్టన్ వెస్ట్, బ్రాడ్‌ఫోర్డ్, హెమల్టన్ సౌత్, సస్కాటో.

వసూలు పరంగా భారత్‌లోని రాష్ట్రములు ఇట్లు గలవు. కేరళ, జమ్మూ కశ్మీర్, కర్నాటక, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, వెస్ట్ బెంగాల్, పంజాబ్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్.

వసూలు పరంగా భారత్‌లోని జమాఅతులు ఇట్లు గలవు. హైద్రాబాద్ ప్రథమ స్థానములో ఉండగా, ఖాదియాన్ ద్వితీయ, పత్తాపిరియం, కాలికట్, కోల్కత్తా, బెంగళూరు, చెన్నై, కరుళాయి, రిషినగర్, ఢిల్లీ గలవు.

ఆస్ట్రేలియాకు చెందిన మొదటి 10జమాఅత్‌లు ఈ విధముగా గలవు. క్యాస్టల్ హిల్, మెల్‌బర్న్ లాంగ్ వరన్, పెన్‌రిత్, మెల్‌బర్న్ బెర్‌విక్, మర్జటన్ పార్క్, బర్జబన్, ఎడ్‌లాండ్ సౌత్, బ్రెజ్‌బన్ లోగాన్, కెన్‌బేరా, ప్లేంటన్.

బాలలకు చెందిన ఆస్ట్రేలియా జమాఅత్‌లు ఈ విధముగా గలవు. పెన్‌రిత్, ఎడ్‌లాండ్‌సౌత్, బర్జ్‌బన్ లోగాన్, మల్బర్న్ లాంగ్ వెరన్, మల్‌బర్న్ బెర్విక్, బర్జ్‌బన్ సౌత్, మార్జన్ పార్క్, మౌంట్‌డ్రూఇట్, కాస్టెల్ హిల్, మెల్‌బర్న్ ఈస్ట్.

ఈ పేర్లన్ని ఉర్దులో వ్రాయబడినవి, కావున చదవడంలో పొరపాటు దొర్లే అవకాశం గలదు. (అందుకని ఆంగ్లంలో కూడ వ్రాయడం జరిగింది.) మొత్తానికి ఈ స్థానాలను గూర్చిన సమాచారం ఆయా జమాఅత్‌లకు ముందుగానే చేరి ఉంటుంది.

పాల్గొన్న అన్ని దేశముల సభ్యుల ధనము, కుటుంబములో అల్లాహ్ తఆలా శుభము కలిగించి, భవిష్యత్తులో కూడ ఉన్నత త్యాగములు సమర్పించుటకు అనుగ్రహించుగాక! (ఆమీన్).

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

( 2వ నెం పేజి తరువాత) అతడు కేవలం తనను ఏకేశ్వరుడనని, తనకు సాటి ఎవరు లేరని విశ్వసించమని కోరుచున్నాడు. అతని పరిపూర్ణ విశిష్టతలను విశ్వసించుము. అతని అవతారులను విశ్వసించి వారిని అనుసరించుము. కాని దాసుల హక్కులను చెల్లించు విషయంలో కష్టాలు ఎదురవుతాయి. ఇక్కడికి వచ్చిన తరువాత మనస్సు మోసపోతుంది. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 19)

అందుకే సాధ్యమైనంత వరకు వాటిని అనగా దాసుల హక్కులను చాలా పరిరక్షించాలి, కాపాడాలి. పొరపాటున కూడ ఇతరుల హక్కులను హరించువారిగా మానవుడు మారకూడదు. కావున అల్లాహ్ తాలా యొక్క ప్రాణుల హక్కులను కూడ పూర్తి స్థాయిలో చెల్లించాలనే నిబంధన విశ్వాసులకు గలదు. ప్రత్యేకించి వారికి అతి సమీపంలో ఉన్న వారి హక్కులను చెల్లించాలి. ఎందుకనగా అల్లాహ్ తాలా వారిని బాధ్యులను చేసెను. కేవలం ఆర్థిక హక్కులనే చెల్లించడం కాదు, మనోభావాల హక్కులను కూడ చెల్లించాలి. మేము మా కుటుంబీకుల ఆర్థిక అవసారాలన్ని తీర్చిన కూడ వారు కృతఘ్నతనే చూపుచున్నారని కొందరు ఆవేదనను వ్యక్తపర్చుతుంటారు. ఒకవేళ పురుషులు వారి కుటుంబీకులకు ఆర్థిక అవసరాలను, వారి ఇతర అవసారాలను తీర్చినప్పుడు మహిళలలో, పిల్లలలో వారి భర్తల పట్ల, తండ్రుల పట్ల కృతజ్ఞత భావం ఏర్పడాలి. కాని పురుషులు గుర్తుంచుకోవలసిన మరో విషయమేమనగా వారి మనోభావాలను కూడ దృష్టియందుంచుకోవాలి. ఇది కూడ హక్కులోని భాగమే. ఉత్తమముగా మసలుకోవడం, సత్ప్రవర్తనతో నడుచుకోవడం కూడ చాలా ముఖ్యం. కేవలం అన్నపానియాల అవసరాలను తీర్చడానికి మానవుడు జంతువు కాదు. మానవుల పట్ల మనోభావాల పరంగా కూడ సవ్యముగా నడుచుకోవాలి. ఈ విషయం పట్ల కూడ ప్రత్యేక శ్రద్ధను చూపాలి. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్వాసాన్ని పటిష్టపర్చుకోవడం కోసం రెండు రకాల హక్కులను తప్పక చెల్లించాలని తెలుపుచూ మరొకచోట ఇట్లనిరి:

" ధర్మానికి రెండు శాఖలు గలవు. ఒకటి దేవున్ని ప్రేమించడం, రెండవది మానవుల పట్ల ఎంతటి అభిమానంను చూపవలెననగా వారి బాధలను తన బాధలుగా భావించుకోవాలి. వారి కోసం దుఆలు చేయాలి."

(నసీమే దావత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19, పుట 464)

ఇక్కడ కూడ సామీప్యులను గూర్చి గల పట్టిక వలే మానవుల పట్ల చూపించు అభిమానంలో కూడ ఆ క్రమమే ఉంటుంది. సాధారణముగా అందరిని అభిమానించాలి. ఎంతగా అభిమానించాలనగా, వారి బాధలను తమ బాధలుగా భావించాలి. ఈ విషయంలో మనము చేయు నినాదం "అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు" యొక్క వాస్తవము కూడ ఇదే. మానవజాతి పట్ల చూపు సానుభూతిలో ఎంతగా ఎదగవలెననగా వారి బాధలను తమ బాధలుగా భావించాలి. కాని తమ సమీపంలో ఉన్న వారి పట్లనే కల్మషం ఉన్నచో ఇతరులకు ఏ విధముగా సానుభూతిని పంచగలడు.

కావున ఈ కోణంలో కూడ ఈ పర్వదిన వేడుకలో తమ కుటుంబీకుల, తమ బంధువుల, తమ తోటివారి, ఇతరుల హక్కులను చెల్లించుట వైపు అందరు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి. ఎక్కడైనా ఎవరిపట్ల గాని ఏవైన మనస్పర్థాలు ఉన్నచో వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించాలి. కఠినత్వంను దూరం చేసుకుంటు, మృదుత్వమును అలవర్చుకొనుటకు ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా లక్షణాలు పరిపూర్ణమైనవి. కాని అల్లాహ్ తాలా కూడ నా లక్షణాలకు ప్రతీకగా నిలవమని ఆదేశించెను. తమ తమ సాహాయశక్తులకు అనుగుణముగా అల్లాహ్ లక్షణాలను అలవర్చుకోవడం కూడ ఒక రకముగా అల్లాహ్ తాలాకు కృతజ్ఞత తెల్పినట్లే అవుతుంది. అదే విధముగా తమ తమ సామర్థ్యములను బట్టిఅతని సౌందర్యము, సౌభ్రాంతుత్వంనకు ఆదర్శముగా నిలువవలెను. ఫలితముగా పండుగ సంతోషములు కేవలం తమ వరకే, తమ పరిసరాల వరకే పరిమితం కాకుండా సమాజంలో కూడ వ్యాపిస్తాయి. ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులను చెల్లించువారలు కావలెను. అంతేగాకా జమాఅత్ ఐక్యతను కాపాడుకొనుటకు కూడ ఈ హక్కులను చెల్లించుకోవలసి ఉంటుంది. ఈ విధానం ఎక్కడైతే మనకు నిజమైన సంతోషాలను చేకూరుస్తుందో అక్కడ జమాఅత్ అభివృద్ధికి బాటలు వేసిన వారమవుతాము. ఈ విషయములో మనకు మార్గదర్శనం చేయుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. నిస్సహాయ సోదరునికి సహాయం చేయు అలవాటును అలవర్చుకోవలెను. ఇద్దరు సోదరులున్నప్పుడు ఒకరికి ఈత వచ్చును, మరొకరికి ఈత రాదు. అలాంటప్పుడు రెండవ సోదరుడు మునిగిపోతున్నప్పుడు మొదటి సోదరుడు అతడిని మునిగిపోనివ్వాలా? లేకా కాపాడాలా?, ఇది ఎంతటి సిగ్గుచేటు. అతడు మునిగి పోకుండా కాపాడడం మొదటి సోదరుని బాధ్యత. అందుకోసమే పవిత్ర ఖుర్ఆన్‌లో **తఆవను అలల్ బిర్రి వత్తఖ్వా** అని హితబోధ చేయడమైనది. అనగా నిస్సహాయ సోదరునికి చేయుతనివ్వు. ఆచరణాత్మకమైన, ఆర్థిక పరమైన లోటుపాటులలో కూడ వారికి సహాయం అందించుము. శారీరకముగా ఉన్న బలహీనులకు వైద్యంను అందించుము. బలహీనులకు బలవంతులు సహాకరించనంత వరకు అది ఒక జమాఅత్ అనబడదు. అందుకు తగిన సరైన విధానం వారి లోపాలను కప్పిపుచ్చడం. నూతన ముసల్మానులను చూసి హేళన చేయకుమని అనుచరులకు కూడ బోధించడం జరిగింది. ఎందుకనగా గతంలో మీరు కూడ ఇలాగే ఉండేవారు. అదే విధముగా పెద్దలు చిన్నలకు సేవలు చేయవలెను. మృదుత్వంతో, నున్నితముగా వారి పట్ల వ్యవహరించవలెను. ఒకరు మరొకరికి నష్టం చేసుకున్నచో అది జమాఅత్ అనబడదు. నలుగురు కూర్చున్నప్పుడు తమ బలహీన సోదరుని లోపాలను, తప్పులను చర్చించకుము. వారిని ద్వేషించకుము, హేళన చేయకుము. ఇలా ఎన్నడు చేయకూడదు. ఐకమత్యంతో బలం చేకూరాలి. సంఘటితం కావలెను. ఫలితముగా ప్రేమలు పెరుగును, శుభములు కలుగుతాయి..... సుగుణాల శక్తులను ఎందుకు విస్తరింప జేయకూడదు. ఇది అభిమానంను, సానుభూతిని, క్షమా గుణమును, కరుణను సాధారణముగా చేసుకున్నప్పుడే సాధ్యమవుతుంది. అన్ని అలవాట్లపై దయా, సానుభూతి, దాచిపెట్టడం వంటి వాటికి అధిక ప్రాధాన్యత నివ్వుము. చిన్నచిన్న విషయాలపై మనస్సును గాయపర్చు, బాధించునట్టి కఠిన వైఖరీలను ప్రదర్శించకూడదు.... కొందరు మరికొందరి తప్పులను క్షమించి దాచిపెట్టినప్పుడే జమాఅత్ ఏర్పడుతుంది. ఈ స్థితి నెలకొన్నప్పుడే ఒకరు మరొకరికి సహాయముగా నిలిచి ఒక డాలుగా ఏర్పడుతారు. అప్పుడే తమ సొంత సోదరుని కన్న ఎక్కువగా భావించు కొందురు....... అల్లాహ్ తాలా అనుచరులకు కూడ ఇలాంటి సోదర భావపు ఆలోచనలనే ఒక వరముగా అనుగ్రహించాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా వారికి లభించిన సోదరత్వం ఒకవేళ వారు బంగారు పర్వతాలను పంచిపెట్టిన కూడ వారికి దక్కేది కాదు. ఆ పరంపరను అనుసరించే అల్లాహ్ తాలా ఈ పరంపరను నెలకొల్పినాడు. అటు వంటి సోధరభావంను అతడు ఈ పరంపరలో కూడ పుట్టించును."(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 347-349)

కావున మనము అన్ని స్థాయిలలో ప్రేమాభిమానాలను, సోదరభావాలను నెలకొల్పుటకు మరియు హక్కులను చెల్లించుటకు ప్రయత్నించాలి. ఈ అంశాలే మనకు వాస్తవమైన పండుగ వాతవరణమును, సంతోషాలను పొందునట్లు చేస్తాయి. అల్లాహ్ తాలా మనలను తన నిజమైనా కృతజ్ఞులుగా చేయునుగాకా!. అతని ఆరాధనల హక్కులను కూడ చెల్లించు వారలము కావలెను. అతని దాసుల హక్కులను చెల్లించు వారలము కావలెను.

ఖుత్బా సానియా తరువాత మనం దుఆ చేయుదుము. దుఆలలో మనము నిజమైన భక్తులుగా మార్చుమని, దాసుల హక్కులను చెలించు స్వచ్ఛమైన విశ్వాలుగా మార్చుమని అల్లాహ్‌తో వేడుకున్నట్లుగా, నేడు జమాఅత్ అహ్మదియ్య సభ్యులపై గల సమస్యలను దూరం చేయమని కూడ వేడుకోవలెను. జమాఅత్ రూపంలో సమస్యలలో చిక్కుకున్న వారందరి సమస్యలు కూడ దూరం కావాలని దుఆలు చేయగలరు.

వ్యాజ్యాలలో చిక్కుకున్న వారిని వ్యాజ్యాల నుండి త్వరగా విముక్తి కల్పించమని దుఆలు చేయగలరు. ప్రత్యేకించి పాకిస్తాన్‌లో చాలా మంది దైవఖైదీలు గలరు. ద్వీపప్రాంతాలలోకూడ దైవ ఖైదీలు ఉన్నారు. వారు త్వరగా విడుదల కావాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరు. మరేవరైన ఏదేని సమస్యలలో ఉన్నచో వారిని ఆయా సమస్యల నుండి దూరం చేయమని దుఆ చేయగలరు.

ఖుత్బా సానియా మరియు దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా శుభాకాంక్షాలు తెల్పిరి.

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్. అందరికి "ఈద్ ముబారక్" పర్వదిన శుభాకాంక్షాలు. ఎం.టి.ఏ ద్వారా కూడ ప్రపంచమంతటికి "ఈద్ ముబారక్". అల్లాహ్ తాలా మీ అందరికి పండుగ యొక్క నిజమైన సంతోషాలను కల్గించుగాకా!. అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహ్.

(12వ పేజి తరువాత చదువుము)

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు. గాంబియా తన జనాబా ప్రాతిపధికలో, విస్తీర్ణంలో చిన్న దేశం, కావున వ్యవసాయ పరంగా అది స్వయం ప్రాతిపత్తిని కల్గి ఉండవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గాంబియా అధ్యక్షుల వారిని ఉద్దేశిస్తూ ఇలా తెల్పిరి: మీరు ప్రణాళిక సిద్ధం చేయండి, పాకిస్తాన్ నుండి వ్యవసాయ విభాగంలో అనుభవం గలవారిని అక్కడికి పంపించ వచ్చును. వ్యవసాయ రంగంలో కూడ అధునాతన యంత్రాలను ఉపయోగించి లాభాలు ఆర్జించవచ్చును.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: గాంబియాలో మేము మీకు ఆదర్శవంతమైన గ్రామాలను ఏర్పాటు చేసి ఇచ్చెదము. ఒక విధముగా చెప్పదలచినచో గాంబియాలోని ఒక మారుమూల ప్రాంతములో ఈ ప్రణాళిక ఆచరించబడుతుంది. ఆయా ప్రాంతాలలో సూర్యరశ్మి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించడం కోసం పైపు లైన్‌లు వేస్తున్నారు. ఒక పెద్ద నీళ్ల ట్యాంక్‌ను నిర్మించడం జరుగుతుంది. వ్యవసాయ క్షేత్రం, యంత్రాల పరిరక్షణ, అందుకు తగిన శిక్షణ కార్యక్రమాలను నేర్పుటకు ఒక శాఖ పరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పటిష్టమైన రహదారులు, రహదారులకు ఇరువైపుల వీది దీపాలను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒకవేళ మస్జిద్ లేకున్నచో ఆ ఆదర్శగ్రామంలో మస్జిద్‌ను కూడ నిర్మించడం జరుగుతుంది.

ఈ విషయంపై మంత్రి వర్యులు మాట్లాడుతు, నేను మిమ్ములను ఎంతో గౌరవప్రధమైన స్థాయిలో చూస్తున్నాను. జమాఅత్ అహ్మదియ్య వివిధ శాఖలలో గాంబియా దేశ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలందిస్తుంది. మేము వాటికి ప్రాధాన్యత ఇచ్చెదము. ఆపై మీకు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

మరల జల్సా సాలాన విషయమును చర్చిస్తూ మంత్రి వర్యులు ఇలా మాట్లాడిరి: జల్సా ఏర్పాట్లు, క్రమ శిక్షణ ఎంతో భాగున్నాయి. 30 వేలకు పైగ జనులు ఒకే ప్రాంతములో ఎంతో సురక్షితముగా కూర్చున్నారు. ఎలాంటి తగాదలు, గొడవలు ఎక్కడ కనిపించలేదు. ఇలాంటి ప్రశాంతవంతమైన వాతవరణంతో నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను ఇక్కడ చాలా విషయాలను నేర్చుకున్నాను. గాంబియాలో కూడ ఇలాగే జల్సాలను నిర్వహించగలరు. మేము కూడ ఈ విధముగానే నడుచుకుంటాము.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " ఇన్షా అల్లాహ్ నేను గ్యాంబీయా పర్యటణకు వచ్చెదను" అని తెల్పిరి.

మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో భేటి అయిన తరువాత తమ అభిప్రాయమును ఇలా తెల్పిరి: హుజూర్ అన్వర్ గారి జల్సా ప్రారంభపు ప్రసంగము ఎంతో ప్రభావితముగా, విజ్ఞాన భరితముగా ఉన్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు వాస్తవానికి మానవజాతికి ఆదర్శవంతులు. మంత్రివర్యులు జల్సా ఏర్పాట్లను చూసి కూడ చాలా ప్రభావితుడయ్యెను. మరల ఇలా తెల్పిరి: నేటి కాలంలో చిరునవ్వు చిందిస్తూ ఒకరు మరొకరిని పలుకరించడం అసాధరణమైన విషయం. అతిథులకు ఆతిథ్యం ఇచ్చే విధానం ఎంతో శ్రేయస్కరమైనది. అన్నపానియాలు ఏర్పాట్లు ఎంతో అమోఘం, బసచేయుటకు చేసిన ఏర్పాట్లు, అతిథులను జల్సా ప్రాంగణం వరకు తీసుకువెళ్ళి, తీసుకువచ్చే విధానం అద్భుతం. ఈ జల్సాలో పాల్గొన్న తరువాత రాబోయే జల్సాలో కూడ పాల్గొనాలని, జల్సాలలో పదే పదే పాల్గొనాలనే ఆకాంక్షను పెంచుతున్నది. జమాఅత్ అహ్మదియ్య ఇమాం గారు గాంబియాకు వచ్చి తమ శుభప్రధమైన పాదాలను మా దేశంలో మోపాలనేది నా బలమైన ఆకాంక్ష. నేను మాదేశం వెళ్ళిన తరువాత దేశ ప్రధానికి పూర్తి నివేదికను ఇస్తాను, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను గాంబియాకు ఆహ్వానించాలని కోరుతాను. ఇన్షా అల్లాహ్. హుజూర్ అన్వర్ గారిని రాష్ట్ర ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరుగుతుంది. రాష్ట్రం మొత్తం ప్రోటోకాల్ ప్రకారం హుజూర్ అన్వర్ పర్యటణ చేయుదురు.

మంత్రి వర్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయినా తరువాత ఎంతో హర్షం వ్యక్తం చేశారు. హుజూర్ అన్వర్‌తో కలిసిన తరువాత వారికి మనశ్శాంతి లభించినదని, హుజూర్ అన్వర్ గారి ప్రకాశవంతమైన ముఖమును వీక్షించడం ద్వారా మనస్సులో, మేధస్సులో ఒక అద్భుత అనుభూతి కల్గిందని కూడ వారు తెల్పిరి. మరల వారిట్లు తెల్పిరి: జమాఅత్ అహ్మదియ్య ఇమాం ప్రపంచమంతటికి ఖలీఫా అయినప్పటికి ఎంతో వినయంతో నడుచుకుంటున్నారు. ఇంతటి ప్రేమాభిమానంలు, విధేయత కల్గిన వ్యక్తి ప్రపంచ ప్రజలందరి నాయకులు, అధికారులు అని ఆలోచించినచో నమ్మశక్యం కావడం లేదు.

హుజూర్ అన్వర్ గారితో మంత్రి వర్యుల భేటి 12 గంటల 10 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత మంత్రివర్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో తీసుకునే భాగ్యమును కూడ పొందారు.

హేటి బృంధంతో హుజూర్ అన్వర్ భేటి:

గ్యాంబీయా దేశ మంత్రివర్యుల భేటి తరువాత 12 గంటల 15 నిమిషాలకు హేటి నుండి వచ్చిన అతిథుల బృంధంతో హుజూర్ అన్వర్ భేటి అయినారు.

హేటి నుండి వచ్చిన అతిథులలో గౌ॥ జోసెఫ్ ఫీరే రిచార్డ్ డుప్లాన్ గారు హేటి దేశ అధ్యక్షుల వారి ప్రతినిధ్యం వహిస్తూ జల్సాలో పాల్గొన్నారు. వారితో పాటు మరొక అతిథులు గౌ॥ ఈవెన్స్ సౌఫ్రాంట్ గారు, హేటి దేశ ధార్మిక వ్యవస్థ అధ్యక్షుల వారు కూడ జల్సాలో పాల్గొన్నారు.

ఇరువురు అతిథులు జల్సా సాలాన ఏర్పాట్లను వీక్షించి ఈ ఏర్పాట్లు నమ్మశక్యం కాకుండా ఉన్నాయని తమ ఆశ్చర్యమును వ్యక్తపర్చారు. సేవకులందరిలో వినయ విధేయతలే కనిపించాయి. ఎంతో ఉత్తమమైన క్రమశిక్షణను కల్గి ఉన్నారు. నలువైపుల సోదరభావం పెంపొందినది. ఒకే చోట ఇంత మంది జనులు ఏకమైనా కూడ ఎలాంటి అపశ్రుతులు చోటు చేసుకోలేదు. ఎలాంటి పరస్పర వాగ్వివాదములు జరుగలేదు. ప్రజలు భోజన సమయాలలో కూడ ఎలాంటి త్రోపులాటలు చేసుకోవడం కనిపించలేదు. వారిలో ఒకరు మరొకరికి తమపై ప్రాధాన్యత నిచ్చుకొనుచుంటిరి. మా ఈ ప్రయాణం అహ్మదియ్యత్ యొక్క వాస్తవిక ముఖమును మాకు చూపించినది. నేను జమాఅత్ అహ్మదియ్యను ఎంతో ప్రశంసిస్తున్నాను. ఈ ఒక్క జమాఅత్ ఇతర ధర్మాల వారితో కలసి పని చేయగలదని నేను నిస్సందేహముగా తెల్పుచున్నాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా తెల్పిరి: మీరు జల్సాలో పాల్గొన్నందుకు మీకు కృతజ్ఞతలు. అందుకు అతిథులు హుజూర్ అన్వర్‌తో " మీరు మమ్ము జల్సాకు ఆహ్వానించినందుకు, మాకు అతిథి మర్యాధలు చేసి మమ్ము గౌరవించినందుకు మీకు ప్రత్యేకముగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము" అని సమాధానం ఇచ్చిరి.

హుజూర్ అన్వర్ గారు ఇలా తెల్పిరి: హేటిలో జమాఅత్ అహ్మదియ్య ఇంకా రిజిష్టర్డ్ కాలేదు. ప్రస్థుతం మీ ప్రభుత్వం ఈ విషయంను పరిశీలిస్తుంది. జల్సాలో 30 వేలకు పైగా ప్రజలు పాల్గొనడంను మీరు మీ కన్నులతో స్వయముగా వీక్షించారు. ప్రతి ఒక్కరు ఇతరులను చిరునవ్వుతో పలుకరించు కొనుచున్నారు. పరస్పరం ప్రేమానురాగాలతో కలసిమేలసి ఉన్న వాతవరణంను చూశారు. ఎలాంటి అల్లరులు, అలజడలు లేవు. ఒక ఐఖ్యతభావంను మీరు చూశారు. ప్రేమానురాగాలు, సోదరభావం, ఐఖ్యమత్యం, శాంతి సామరస్యతలు ఇవే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన, వాస్తవమైన బోధనలు.


**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ਖ਼ਾਦੀਯਾਨ

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 07 FEB 2019 Issue No. 06

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(హుజూర్ అన్వర్ పర్యటనల నివేదిక)**

" నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్దులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. " (హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ డుప్లాన్ గారు).

" జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు."

(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)

" ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం."

(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫేసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )

" జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. "

(గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ ఫాస్టరు.)

(జులై 31, 2017. సోమవారం.)

ఈ రోజు కార్యక్రమము ప్రకారం కబాబీర్ (ఫలస్తీన్), గాంభీయా, హేటి, ఫలస్తీన్, కరోషియా, సైపర్స్, ఇండోనేషియా, నేపాల్, అమెరికా, హెంగీరీ మరియు దక్షణ కోరియా నుండి వచ్చిన అతిథులు మరియు బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్‌తో భేటి కావడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ భేటి కార్యక్రమము ఉదయం 11 గంటల 10 నిమిషాలకు ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్‌తో కబాబీర్ బృంధపు భేటి.

కబాబీర్ (ఫలస్తిన్) నుండి ఈ సంవత్సరము 57 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. ఈ బృంధంతో హుజూర్ గారి భేటి కార్యక్రమము మహమూద్ ప్రాంగణములో ఏర్పాటు చేయదైనది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంధ సభ్యులందరి క్షేమములు అడిగి తెలుసుకొనిరి. మరియు జల్సా కార్యక్రమాలను గూర్చి చర్చించిరి.

ఒక మహిళ తనను ఇలా పరిచయం చేసుకొనెను: నేను రెండవ సారి జల్సాలో పాల్గొన్నాను. మేమందరము జల్సాలో పాల్గొన్నందుకు మాకు ఎంతో ఆనందముగా ఉంది. జల్సా ఏర్పాట్లన్నియు చాలా భాగున్నాయి. మరల వారిట్లు తెల్పిరి: మా కుటుంబములో నేను ఒక్కరినే అహ్మదియురాలిని, మిగిలిన వారు భయభ్రాంతులకు గురి అవుచున్నారు. వారు అహ్మదీయ్యత్ స్వీకరించుటకు అల్లాహ్ అవకాశం కల్పించవలెనని దుఆ చేయమని కోరుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చిరి. " అల్లాహ్ తాలా అనుగ్రహించుగాక!. "

మరొక మహిళ ఇలా పరిచయం చేసుకొనెను:హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగాలు మాకు ఒక నూతన విజ్ఞానాన్ని ప్రసాధించాయి. ప్రసంగాలన్నియు ఎంతో గొప్పగా గలవు. మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. మా విజ్ఞానం కూడ పెరిగింది.

మరొక సభ్యుడు ఇలా తెలిపెను: జల్సా సాలాన సమయంలో వర్షం కురిసింది. ఇందుకు ఏదైన ప్రత్యేకత ఉన్నదా? అని అడుగగా, హుజూర్ అన్వర్ గారు " వర్షం శుభసూచకం, కరుణామయం. వర్షం కురిసిన కూడ జల్సా ఏర్పాట్లన్నియు నిరాటకంగా కొనసాగాయి. వర్షం ఎక్కడ ఆటంకముగా మారలేదు. "

మరొక సభ్యుడు అరబ్ దేశాలలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు, వారి మధ్య అంతర్గత యుద్ధాలు, అక్కడ జరుగుతున్న విధ్వాంసంను గూర్చి చర్చిస్తూ, ఈ యుద్ధాలు ఏ విధముగా అంతమొందుతాయని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారు ఈ విధముగా సమాధానం ఇచ్చిరి: వాస్తవమేమనగా ఏ ఆయుధాలతో వారు యుద్ధాలు చేయుచున్నారో ఆ ఆయుధాలను వారికి దజ్జాల్ శక్తులు అమ్ముచున్నాయి. వాటికి కేవలం ధనమే లక్ష్యం. ఆయుధాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు అనే విషయం వారికి అవసరం లేదు. వారికి కేవలం ధనమును సంపాధించాలనే లక్ష్యము ఒక్కటే గలదు. అందుకే వివేకంతో ఆలోచించండని ముసల్మానులకు నచ్చజెప్పండి. వారు స్వయముగా తమ స్వహస్తాలతోనే తమను తాము నాశనం చేసుకుంటున్నారు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దజ్జాల్ శక్తుల నుండి దూరముండమని హితోపదేశం చేశారు. అందుకే ఈ కాలపు ఇమాం మరియు మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినప్పుడే దజ్జాల్ మోసాల నుండి రక్షించబడుదురు. ఈ కాలపు ఇమాంను విశ్వసించనందుకే వారు దజ్జాల్ ఒడిలోకి చేరుతున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కబాబీర్ సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్య ( అహ్మదీయ యువకుల నాయకుడిని) ను ఉద్దేశించి ఇలా సలహా ఇచ్చిరి: కబాబీర్ జల్సా కార్యక్రమాలలో, నిర్వాహణ పనులలో యువకులను పాల్గొనునట్లు చేయగలరు. ఒక సదర్ గా యువకులను జల్సా విధులలో భాగస్వాములను చేయడం మీ బాధ్యత. జల్సా పనులలో వారిని చేర్పించాలి. యువకులను మనము ఏవిధముగా జల్సా కార్యక్రమాలలో, పనులలో భాగస్వాములమ చేయగలము అనే విషయంపై కబాబీర్ అధ్యక్షుల వారితో చర్చించండి.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఈ విధముగా సూచించిరి: మీ యువకులు మస్జిద్‌కు వచ్చి నమాజ్ సల్పేలా, క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలు చూసేలా, నా జుమా ప్రసంగాలు, ఉపన్యాసములను వినేలా వారికి శిక్షణ ఇవ్వగలరు.

కబాబీర్ బృంధంతో హుజూర్ గారి భేటి 11 గంటల 50 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత బృంధ సభ్యులందరు కుటుంబాల వారిగా హుజూర్ అన్వర్‌తో కలసి ఒక ఫోటో తీయించుకునే భాగ్యమును పొందారు.

చదువుకునే విద్యార్థులందరికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రేమతో పెన్నులను, చిన్న పిల్లలకు చాక్లేట్స్‌ను పంచిపెట్టారు.

గ్యాంబీయాకు చెందిన వ్యవసాయ మంత్రివర్యులు హుజూర్ గారితో భేటి:

కబాబీర్ బృంధంతో భేటి అయినా తరువాత హుజూర్ అన్వర్ తమ కార్యాలయమునకు వెళ్ళారు. అక్కడ ప్రోగ్రాం ప్రకారం గాంబియా నుండి వచ్చిన అక్కడి వ్యవసాయ మంత్రివర్యులు ఉమర్-ఏ-జాల్వీ గారు హుజూర్ అన్వర్‌ను మర్యాద పూర్వకముగా కలుసుకునే భాగ్యమును పొందారు.

ఈ క్రమంలో హుజూర్ అన్వర్ వారితో గాంబియాకు చెందిన వ్యవసాయ శాఖ తన స్వయం ప్రాతిపత్తిపై కొనసాగుతుందా? అని అడిగి తెలుసుకొనగా, అందుకు మంత్రి వర్యులు ఇంకా స్వయం ప్రాతిపత్తిపై కొనసాగడం లేదని సమాధానం ఇచ్చారు.

(11వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz